నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు

నవతెలంగాణ -కోదాడరూరల్

నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఏడి వాసు, ఏవో రజని అన్నారు. గురువారం మండల పరిధిలోని విత్తనాలు, ఎరువులు, అమ్మే దుకాణాలను తనిఖీలు నిర్వహించి మాట్లాడారు .తనిఖీలో బాగంగా రైతులకి నాణ్యమైన విత్తనాలను తీసుకోవాలని, నారు పోసుకునే ముందు విత్తనాలను మొలక కట్టి చూసుకోవాలని తెలియపరిచారు. విత్తన డీలర్లు కు స్టాక్ రిజిస్టర్ , ధరల పట్టికను , చట్ట రీత్యా అన్నీ డాక్యుమెంట్స్ ఉండాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినట్లైతే చట్ట రీత్యా కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వారి వెంట వ్యవసాయ అధికారులు, దుకాణ దారులు పాల్గొన్నారు.

'పాఠశాలల రక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు శిక్షణ తొలి మెట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి తనిఖీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ను పెంచుకొని పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ ఇన్‌చార్జి డైరెక్టర్ జీ.మాధవి, రిసోర్స్ పర్సన్స్ బొప్పని యాదయ్య, మర్యాద అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, భవిత కేంద్రం ఇంచార్జ్ బోయ శ్రీనివాస్, సీఆర్‌పీ జయకాంత్, జాన్, ప్రవల్లిక, వరలక్ష్మి పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

- మిర్యాలగూడలో విరాళాలు సేకరించిన జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

వరద బాధితులకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీతల వల్ల ఎంతో మంది పేద ప్రజలు అభాగ్యులయ్యారని, ఇండ్లు, సామాగ్రి అంతా కోల్పోయి అనాధలుగా మిగిలారన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు తోచిన విధంగా వరద బాధితులకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలన్నారు. మొత్తం రూ.80 వేల విరాళాలు సేకరించి పంపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరుశు రాములు, వరలక్ష్మి, గోవర్ధనమ్మ, తిరుపతి రామ్మూర్తి, పాల్వాయి రాంరెడ్డి, దేశిరంనాయక్, లక్ష్మీనారాయణ, కోడైరెక్క మల్లయ్య, బాబు నాయక్, సైదానాయక్, చెనగని యాదగిరి, వున్నాం వెంకటేశ్వర్లు, రామారావు, యేసు, నాగేందర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

- కమలా నెహ్రూ దవాఖాన ఎదుట ఆందోళన



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, సబిత అనే మహిళ బాధితురానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కమలా నెహ్రూ దవాఖాన ఎదుట గురువారం బాధితురాలి బంధువులు ధర్నా చేపట్టారు. అనంతరం స్థానిక ఎస్ఐ సంపత్‌గౌడ్, దవాఖాన సూపరిండెంట్ భాను ప్రసాద్ ఆందోళన చేస్తున్న బాధితురాలి బంధువులతో మాట్లాడి బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామనడంతోధర్నాను విరమించారు. అనంతరం బాధితురాలి బంధువులు మాట్లాడుతూ....గత నెల జులై ఏడో తేదీన పైలాన్ కాలనీకి చెందిన ఎర్రవల్లి సబిత డెలివరీ కోసం స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు వచ్చిన మహిళకు డాక్టర్ ఆపరేషన్ చేశారు. ఇన్ఫెక్షన్ కావడంతో ఇన్ఫెక్షన్‌తో ఉన్న మహిళను దవాఖాన నుండి డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపారని, డిశ్చార్ అయిన రెండు రోజుల్లోనే పరిస్థితి విషమించటంతో తిరిగి కమలా నెహ్రూ దవాఖానకు తీసుకురాగా ఇక్కడ చికిత్స అందించలేమని దానికి సంభందించి పరికరాలు లేవని నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. అనంతరం పెషెంట్ బంధువులు ప్రభుత్వ దవాఖానలో వైద్యం సరిగ్గా లేని కారణంగా పక్క రాష్ట్రంలోని మాచర్ల ప్రవేటు దవాఖానకు తీసుకెళ్లగా పరిశీలించి డాక్టర్లు కడుపులో పూర్తిగా ఇన్ఫెక్షన్ అయ్యిందని వెంటనే గుంటూరుకు తీసుకెళ్లాలని సూచించారని, దీనితో పెసెంట్ బంధువులు గుంటూరులోని పలు ప్రయివేటు హాస్పిటల్ తిరగ ఏ దవాఖానలోను చేర్పించుకోలేదని తెలిపారు. చివరిలో ఒక ప్రైయివేట్ హాస్పిటల్‌లో చికిత్స చేయించామని, ఇప్పటికీ రూ .8 లక్షలు ఖర్చు అయినా పరిస్తితి విషమంగానే ఉందని బాధితురాలి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ సరిగా చేయకపోవడం వల్లే కడుపులో ఇన్ఫెక్షన్ అయిందని డాక్టర్లు అక్కడ నిర్ధారించారని, కమల నెహ్రూ దవాఖానలోని డాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని దానివల్ల సుమారు మాకు 8లక్షల పైన ఖర్చు వచ్చిందని ఇప్పటికీ ఆమె పరిస్థితి బాగాలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, నిర్లక్ష్యంగా వహించిన డాక్టర్లపై చర్యలు తీసుకోని బాధితురాలికి న్యాయం చేయాలని కోరారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

భాను ప్రసాద్, దవాఖాన సూపరింటెండెంట్

సబిత అపరేషన్ అనంతరం డిశ్చార్జ్ చేశాం. డిశ్చార్జ్ చేసినప్పుడు ఎలాంటి ప్రాబ్లమ్ లేదని, డిశ్చార్జ్ చేసిన రెండు రోజుల తరువాత హై ఫీవర్‌తో దవాఖానకు వచ్చారని, పరీక్షలు చేసిన అనంతరం హైయర్ దవాఖానకు రిఫర్ చేశాం. బాధితురాలి బంధువులు మాట వినకుండా ప్రయివేట్ దవాఖానకు తీసుకెళ్లారని తెలిపారు. ఆపరేషన్ విషయంలో డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

లక్కీడ్రా ద్వారా మద్యం షాపుల కేటాయింపు



- డిసెంబర్ 1న నూతన మద్యం షాప్‌లు ప్రారంభం
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో ఉన్న 155 మద్యం షాపులకు సంబంధించి 2023-25 సంవత్సరాలకు రెండేళ్ల కాల పరిమితికిగాను జిల్లాలో మొత్తం 155 మద్యం దుకాణాలకుగాను ఎస్టీ, ఎస్సీ, గౌడ్ సామాజిక వర్గాలకు నూతన మద్యం పాలసీననుసరించి వారికి రిజర్వేషన్ ప్రకారం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులు కేటాయించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్‌తో కలిసి కమిటీ సభ్యులు ఎక్సైజ్, ప్రోహిబిషన్ సూపరిండెంట్ బీ.సంతోష్, ఎస్సీ అభివృద్ధి అధికారి ఎల్.శ్రీనివాస్, బీసీ.అభివృద్ధి సంక్షేమ అధికారి ఖాజా నాజిం అలీ, గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ అధికారుల సమక్షంలో ఎస్టీ, ఎస్సీ, గౌడ్ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ ప్రాతిపదికన మద్యం దుకాణాలు, నిర్ధారించేందుకు డ్రా నిర్వహించి మొత్తం 155 ఏ4 మద్యం షాపుల్లో గౌడ్‌లకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4 షాపులు మొత్తం 52 షాపులను రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. మిగిలిన 103 మద్యం షాపులను జనరల్ స్థానాలుగా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ చాణక్య తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బీ.సంతోష్ మాట్లాడుతూ ఈ నెల 4న మద్యం టెండర్లకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు, పని దినాల్లో టెండర్ దరఖాస్తులను తీసుకుంటారని, ఈనెల 4 నుండి 18వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం టెండర్ దరఖాస్తును అందజేయాలని తెలిపారు. ఈనెల 21న డ్రా ద్వారా ఎంపిక చేస్తారు. టెండర్ లభించినవారు 21, 22 తేదీల్లో మొదటి దశ డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. నవంబర్ 30న టెండర్ పొందినవారికి మద్యం సరఫరా చేస్తారు. డిసెంబర్ 1న నూతన మద్యం షాపులు ప్రారంభించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

కనికరించండి మహాప్రభో..?

- 29 రోజులుగా జీపీ కార్మికుల సమ్మె
- కంపు కొడుతున్న గ్రామపంచాయతీలు
- వలిగొండలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
- కాళ్లపై పడి వేడుకున్న మహిళా కార్మికురాలు

పాలకులు మారారు.. ప్రభుత్వాలు మారాయి. కానీ వారి బతుకులు మాత్రం మారలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ఏండ్లు గడిచినా.. వారి వేతనాలు మాత్రం నేలచూపులే చూస్తున్నాయి. చాలీచాలని వేతనాలతో కుటుంబ భారాన్ని నెట్టుకొస్తున్నా.. గ్రామాల్లో పారిశుధ్యం మాత్రం మెరుగులు దిద్దుతూనే వస్తున్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలోనైనా బతుకులు మారతాయని ఆశించారు. కానీ ఆశలు అందని ద్రాక్షగానే మారాయి. దాదాపు 29 రోజులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీలు కార్మికులు సమ్మెకు దిగారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ రోజుకో కార్యక్రమంతో తమ నిరసనను శాంతియుత మార్గంలో వ్యక్తపరుస్తూనే ఉన్నారు. అయినా రాష్ట్రం ప్రభుత్వం వైపు నుంచి కనీస స్పందన లేకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళనకు గురై ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతుండడం గమనార్హం.



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు 29వ రోజుకు చేరుకుంది. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా, వీటి పరిధిలో 2640 మంది కార్మికులు పని చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీల్లో 2027 మంది కార్మికులు, యాదాద్రిభువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీల్లో 1875మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా ఆయా గ్రామపంచాయతీల్లో ఏండ్ల తరబడిగా పనిచేస్తూ వస్తున్నారు. అయితే 2019 ముందు వరకు గ్రామపంచాయతీ కార్మికులకు జనాభా ఆధారంగా కేవలం నెలకు రూ.1500 నుంచి రూ.2వేలు మాత్రమే చెల్లించేవారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ వర్కర్లుగా గుర్తించారు. అనంతరం కార్మికుల వేతనాలను రూ.8500 వరకు పెంచారు.



కంపు కొడుతున్న గ్రామపంచాయతీలు..

గ్రామపంచాయతీ కార్మికులు దాదాపు నెల రోజులుగా సమ్మెబాట పట్టడంతో గ్రామాలన్నీ దుర్గంధం వెదజల్లుతున్నాయి. అసలే వర్షాకాలం.. పైగా అంటువ్యాధుల సీజన్.. దీంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ఇదిలావుంటే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకో ట్రాక్టర్‌ను ఇచ్చి రోజు చెత్తను తరలించేలా ఏర్పాట్లు చేసింది. దీంతో చాలామంది ప్రజలు ఇండ్లల్లో పెంటదిబ్బలను పూర్తిగా తొలగించి.. ప్లాస్టిక్ కవర్లు, చెత్తబుట్టల్లో వేసుకుని ఇంటి ముందుకు ట్రాక్టర్ రాగానే అందులో వేసేవారు. కానీ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టడంతో ఇండ్లల్లో చెత్త నిండిపోవడం.. కాలనీ సమీపంలోనే చెత్తను వేస్తుండడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. ఇదే సమయంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సర్పంచులకు పెద్దతలనొప్పిగా మారింది. చెత్తను తీసుకెళ్లడం లేదని, కాలనీల్లోనే చెత్త వేయడం వల్ల వాసన వస్తుందంటూ.. చెత్తను తరలించాలంటూ సర్పంచులకు విన్నవిస్తుండడం.. దీంతో చేసేదేం లేక సర్పంచులే స్వయంగా ట్రాక్టర్లు తెచ్చి చెత్త తరలించిన ఘటనలు జిల్లాలో లేకపోలేదు.

వలిగొండలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం..

29 రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం నుంచి ఏలాంటి స్పందన లేకపోవడంతో పంచాయతీ కార్మికులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. వలిగొండ పట్టణంలో గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలోభీమలింగం కాల్వ వద్ద చెత్త పేరుకుపోయింది. దీంతో గ్రామపంచాయతీ అధికారులు జేసీబీ సాయంతో చెత్తను తరలించేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్మికులు అక్కడికి చేరుకుని చెత్తను తొలగింపును అడ్డుకున్నారు.దీంతో అధికారులు పనిని అడ్డుకోవద్దని అనడంతో సమ్మెను నిర్వీర్యం చేయొద్దు.. కనికరించండి అంటూ పంచాయతీ కార్యదర్శి కాళ్లపై పడి ప్రాధేయపడ్డారు. ఇదేసమయంలో పంచాయతీ అధికారులు మొండిపట్టు వీడాలంటూ కార్మికుడు కొండె నర్సింహా జేసీబీపైకి ఎక్కి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన తోటి కార్మికులు నర్సింహా చేతిలోని పెట్రోల్ బాటిల్ లాక్కుని సర్దిచెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ రైతాంగం సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంది

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ -కోదాడరూరల్

తెలంగాణ రైతాంగం సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఉన్నా 19 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ రైతుల పాలిటి దేవుడన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగాగురువారం సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్‌ను సుమంత్రి జగదీశ్‌రెడ్డితోపాటు కోదాడ ఎమ్మెల్యే



బొల్లం మల్లయ్య యాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...19 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు . దేశంలోని ఏ ముఖ్యమంత్రి రైతులకు సంక్షేమానికి తీసుకోని నిర్ణయాలను సీఎం కేసీఆర్ తీసుకోని రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. రైతులంతా సీఎం కేసీఆర్ బాటలో నడుస్తున్నారన్నారు. ఇన్ని రోజులు రాజకీయంగా విమర్శించిన ప్రతిపక్షాలకు నోరు మెదపకుండా చేశారన్నారు .ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. రైతు రుణమాఫీ సంబరాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.జయలక్ష్మి, తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి ముందుకు రాకపోతే పోరాటం మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ. జయలక్ష్మి, తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నకిరేకల్ నియోజకవర్గస్థాయి కార్మిక శిక్షణ తరగతులు నార్కట్‌పల్లిలోనీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో వారు పాల్గొని మాట్లాడారు. కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికులను పెట్టి నిర్బంధం ద్వారా సమ్మెను అనుచాలని చూస్తే మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. కార్మిక సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అదిరించి బెదిరించి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సీఐటీయూ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పోటీ కార్మికులను పెడితే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి కార్మికుల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నారబోయిన శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నరసింహ, చింతపల్లి బయన్న, సీఐటీయూ జిల్లా నాయకులు వంటపాక వెంకటేశ్వర్లు, ఆదిమల్ల సుధీర్ యూనియన్ జిల్లా నాయకులు నరుకుడు బిందెల నరసింహ, మంద ఎల్లయ్య, పీ.అంజయ్య, ఏ.కోటయ్య, వీ.లింగయ్య, ఎండీ.షకీల్, ఎం.బాలమ్మ బిక్షం, ఏ.యాదమ్మ, వెంకట్‌రెడ్డి, సైదులు, గంగారం, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు తీసే.. ఫార్మా కంపెనీ మాకొద్దు!

- ఆరేండ్లుగా కొనసాగుతున్న అఖిలపక్షం నిరసనలు
- నడవని కంపెనీని నడుస్తున్నట్టుగా చిత్రీకరిస్తున్న యాజమాన్యం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

ఫార్మా కంపెనీ స్థాపించబోయే ప్రాంతం వ్యవసాయానికి యోగ్యం కానీ భూమి అయి ఉండాలి.జనవాసాలకు దూరంగా ఉండాలి.వరద నీటి కాలువలు లేని ప్రాంతమై ఉండాలి. తగినంత వెడల్పు గల రోడ్డు సౌకర్యం కలిగి ఉండాలి. ప్రజల ప్రాణాలకు హాని కలిగించేది కాకూడదు.ఆ ప్రాంత ప్రజలు స్వాగతించేదిగా ఉండాలి. కానీ కాంతి ఫార్మా కంపెనీ నిర్వాహకులు అందుకు విరుద్ధంగా ఈ ప్రాంత ప్రజల వ్యతిరేకిస్తున్న బలవంతంగా యాదాద్రి భువనగిరి-నల్లగొండ జిల్లాల సరిహద్దు ప్రాంతమైన పుట్టపాక-గట్టుప్పల్ గ్రామాల మధ్య సర్వేనెం.32లో ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా,అక్రమ పద్ధతుల ద్వారా అనుమతులు తీసుకుని,ప్రజాభిప్రాయం సేకరించకుండానే వాన నీటి వాగు అంచుననే కాంతి ఫార్మా కంపెనీ నిర్మాణం చేపడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.2017 నుంచి వివిధ రూపాల్లో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా సభలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి కేటీఆర్ కు ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీ పెట్టొద్దని ప్రజలు, ఓటర్లు మొర పెట్టుకున్నారు.ఫార్మా కంపెనీ నిర్మాణం పనులు నిలిపివేయాలని మంత్రి కేటీఆర్ నల్లగొండ జిల్లా అప్పటి కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు.కాంతి ఫార్మా కంపెనీ ఏర్పాటును నిలిపివేస్తున్నట్లు జనవరి 9న జిల్లా కలెక్టర్ ఆయా గ్రామా పంచాయతీ లకు రాతపూర్వకంగా ఉత్తర్వులు అందజేశారు. అర్ధాంతరంగ కంపెనీ ఆపేస్తే ఇందులో పనిచేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోతారని, తాము పెట్టుబడి పెట్టిన కోట్లాది రూపాయలకు నష్టం వాటిల్లుతుందని కంపెనీ నిర్వాహకులు నడవని కంపెనీని నడుస్తున్నట్టుగా,కంపెనీలో లేని కార్మికులు ఉన్నట్టుగా,వారికి నెలసరి జీతాలు ఇస్తున్నట్టుగా తప్పుడు సమాచారాన్ని న్యాయస్థానానికి అందజేశారని ప్రజల ఆరోపిస్తున్నారు.2016 లో పుట్టపాక-గట్టుపల్ గ్రామాల మధ్య ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయనున్నట్లు యాజమాన్లు దరఖాస్తు చేసుకున్నారు.2017 జూన్ 17న ప్రజాభిప్రాయం సేకరించేందుకు పర్యావరణ అధికారులు సిద్ధమయ్యారు.తెలుసుకున్న ఈ ప్రాంత ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజల ప్రాణాలను తీసే ఫార్మా కంపెనీ మాకు వద్దని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడంతో వెనక్కి తగ్గిన ఫార్మా అధికారులు.ఈ ప్రాంత ప్రజలు కంపెనీ ఏర్పాటుకు అనుమతిస్తున్నారనీ, తమ కంపెనీ స్థాపించబోయే ప్రాంతం ప్రజల నివాస గ్రామాలకు7కి.మి దూరంలో ఉందని, వ్యవసాయానికి అనువైన స్థలం కాదని వరద నీటి వాగులు కంపెనీ నిర్వాహకులు తప్పుడు సమాచారంతో 2019లో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.2021లో పర్యావరణ శాఖ,డిటిసిపి అధికారులు కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది.



కంపెనీ స్థాపించబోయే ప్రాంతంలోని గ్రామాలు

నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామం రెండు కిలోమీటర్లు, వాయిల్లపల్లి,జనగాం, చిల్లాపురం గ్రామాలు కిలోమీటర్ దూరంలో, చండూరు మండలంలోని గట్టుపల్,తేరేపల్లి గ్రామాలు రెండు కిలోమీటర్ల దూరంలో,మునుగోడు మండలం వెల్మకన్నె, చలిమేడ గ్రామాలు కిలోమీటర్ దూరంలోనే ఉన్నాయి. ఈ గ్రామాలతో పాటు నారాయణపురం మునుగోడు చండూరు మండలాల పరిధిలోని మరో 10 గ్రామాలు ఈ కంపెనీ బారిన పడనున్నాయి.

కంపెనీ స్థాపిస్తే జరగబోయే అనర్థాలు

కంపెనీ స్థాపించాక మూడేళ్ల తర్వాత ప్రకృతి విషతుల్యమవుతుంది.పంటలు పండవు. బోరు బావుల్లో నీరు రంగు మారుతుంది. కంపెనీ నుంచి వచ్చే నీటి వ్యర్థాలతో సోడియం ఉపయోగిస్తే గుండె సంబంధిత రోగాలు వస్తాయి.కాల్షియం ఉపయోగిస్తే కిడ్నీ సంబంధిత రోగాలు వస్తాయి.నైట్రేట్ విషపూరితము వల్ల కంటి సంబంధిత రోగాలు వస్తాయి.ప్రజలు చైతన్యవంతులై కంపనీ ఏర్పాటును మొదట్లోనే అడ్డుకోవాలని రైతులు రైతు సంఘాలు అఖిలపక్ష పార్టీలు ఆందోళన చేపడుతున్నాయి.మునుగోడు ఉప ఎన్నికలు ముగిశాక కొంతకాలంగా స్పష్టంగా ఉన్న కంపెనీ నిర్వాహకులు తిరిగి నిర్మాణం పనులు అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ప్రజలు మరోమారు ఆందోళన ఉద్యమాలు చేస్తున్నారు. రాస్తారోకోలు చేపట్టారు.2023జూలై 17 నుంచి అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. కంపెనీ నిర్వాహకులు మాత్రం బలవంతంగా నిర్మాణం పనులు చేపడుతూనే ఉన్నారు.

పెద్దవూర నూతన ఎస్ఐగా అజ్మీరా రమేష్
నవతెలంగాణ-పెద్దవూర

స్థానిక పెద్దవూర మండలం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా అజ్మీరా రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో పనిచేసిన ఎస్ఐ పచ్చిపాల పరమేష్ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కేంద్రానికి బదిలీపై వెళ్లగా, హైదరాబాద్ ఇంటలీ జెన్స్ సోషల్ మీడియా ఎస్ఐగా ఉన్న అజ్మీరా రమేష్ను పెద్దవూరకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేయడంతో పెద్దవూరలో బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా శాంతి బద్రతలే లక్ష్యంగా పార్టీల కతీతంగా విధులు నిర్వహిస్తామన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ను నియమించండి
- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

నవతెలంగాణ-హాలియా

సెప్టెంబర్15లోగా ఎస్సీ, ఎస్టీ కమిషన్కు చైర్మెన్ సభ్యులను నియమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం పట్ల కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మూడేళ్లుగా దళిత, గిరిజనుల పట్ల ప్రభుత్వం వివక్ష పాటించిన తీరుకు హైకోర్టు ఆదేశాలే నిదర్శనమని పేర్కొన్నారు. కేవీపీఎస్ అనేక సామాజిక ప్రజాసంఘాలను కలుపుకొని సాగించిన ఉద్యమ ఫలితంగా కమీషన్ ఏర్పడిందని తెలిపారు. తక్షణమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ సభ్యులను నియమించాలని తెలిపారు.

రుణమాఫీ.. అన్నదాత ఖుషి

- జిల్లాలో రైతుల సంఖ్య 5.32 లక్షలు
- ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం 8.10 లక్షల ఎకరాలు
- 3.20 లక్షల మంది రైతులు రుణాలను పొందారు
- నేటికీ రుణమాఫీ జరిగింది 50 వేల మందికే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీ ఆచరణ ఎన్నికల ముందు అమలు కానుంది. ఇన్నాళ్లు ఆగిపోయిన రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం నుంచి ఊరింపులే తప్ప ఖాతాలో మాఫీ నగదు జమ కాలేదు. ఇప్పటివరకు రూపాయలు 25 నుండి 30 వేల వరకు మాత్రమే రుణమాఫీ అయింది. 50 వేల రూపాయలు అంతకంటే ఎక్కువ రుణమున్న రైతులు నిరీక్షిస్తున్నారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల రుణమాఫీ గురువారం నుంచి పున ప్రారంభించాలని నిర్ణయించడంతో నల్లగొండ జిల్లాలోని అన్నదాతలకు ప్రయోజనం కలగనుంది. రైతుబంధు తరహాలో విడుదలవారీగా రుణమాఫీ చేసి సెప్టెంబర్ రెండో వారంలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

ఊరించి...ప్రకటించి..

2018 డిసెంబర్ 11 నాటికి ఉన్న లక్షలోపు పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు 2020 మార్చిలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మొదటి విడతలో రూ. 25 వేల లోపు మాత్రమే రుణమాఫీ చేశారు. రెండో విడతల రూ. 50 వేలు వరకు మాఫీ చేసేందుకు చర్యలు చేపట్టిన 25 నుండి 30 వేల వరకు మాత్రమే మాఫీ కాగా మిగతా రైతులు ఎదురుచూస్తున్నారు. 50వేల రూపాయల లోపు రుణం తీసుకున్న రైతులకు సంబంధించి రుణాలకు 2021 ఆగస్టు 16న నుంచి 31 వరకు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన కార్యరూపం దాల్చలేదు. మూడో విడతలో రూ.75 వేల వరకు, నాలుగో విడతలో రూపాయి లక్ష వరకు రుణమాఫీ చేయాలని ప్రాణాలికలు రూపొందించిన అమలు కాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతూ వచ్చారు. కాగా ప్రభుత్వం లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేయాలని ప్రకటించడంతో ఎట్టకేలకు రైతుల ఆశలు నెరవేరనున్నాయి.

వడ్డీలకు వడ్డీ కట్టారు...

బ్యాంకులో తీసుకున్నా రుణం మాఫీ అవుతుందని కొందరు రైతులు రెండు, మూడేళ్లుగా పంట రుణాలు పునరు పునరుద్ధరించుకోలేదు. బ్యాంకర్లు మాత్రం ప్రతి మూడు, ఆరు నెలలకు వడ్డీలను జోడిస్తూ ఖాతా రుణాలను పెంచుకుంటూ పోయారు. ఈ ఏడాది యాసంగి వరకు కూడా రుణమాఫీ కాకపోవడంతో రుణాలను పునరుద్ధరణ చేసుకోని రైతులను బ్యాంకు అధికారులు గుర్తించి వారి వ్యక్తిగత ఖాతాల నుంచి ఆర్థిక లావాదేవీలను నిలిపివేశారు. విధి లేని పరిస్థితుల్లో తీసుకున్న రుణం పై వడ్డీ మీద వడ్డీ చెల్లించి ఖాతాను పునరుద్ధరించుకున్నారు. ఇలా అధిక వడ్డీలు చెల్లించి చాలామంది రైతులు ఆర్థికంగా నష్టపోయారు. రుణమాఫీ ఫలాలు అందిన అవి వడ్డీ రూపంలో మళ్ళీ తిరిగి చెల్లించినట్టే లెక్క అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత రైతు రుణమాఫీ కానుండడంతో రైతుల్లో ఆనందం కనిపిస్తుంది.

జిల్లాలో రైతులు.. రుణాలు...

నల్లగొండ జిల్లాలో 5.32 లక్షల మంది రైతులు ఉండగా 8.10 లక్షల ఎకరాలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 5.32 లక్షల మంది రైతులలో 3.20 లక్షల మంది రుణాలను పొందిన వారు ఉన్నారు. 25 నుండి 30 వేల వరకు రుణాలు తీసుకున్న 50 వేల మంది రైతులకు సంబంధించిన రుణమాఫీ మాత్రమే నేటి వరకు జరిగినట్లు బ్యాంక్ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో 3.20 లక్షల మంది రైతులు 3863 కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారు. జిల్లాలో ఉన్న సుమారు 2.5 లక్షలు మంది రైతులకు సంబంధించి ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉంది.

అసలు, వడ్డీ రెండు మాఫీ చేయాలి

బండ శ్రీశైలం (రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు)

అసలు, వడ్డీ రెండు రుణమాఫీని చేయాలి. ప్రభుత్వం ఏకకాలంలో రుణాలను మాఫీ చేయకపోవడం వల్ల బ్యాంకులు రైతులకు రుణాలను ఇవ్వటం లేదు. 2023 వానకాలం పంటకు సంబంధించిన రుణాలను వెంటనే ఇవ్వాలి. వడ్డీతో సహా పూర్తి రుణమాఫీ చేయాలి.

వరద బాధితులకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళ సేకరణ



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వరద బీభత్సానికి నిరాశ్రయులైన పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం రూ.2వేల కోట్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వరద బాధితుల సహాయార్థం ఒకరోజు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్రెడ్డి



కనగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో..

మాట్లాడుతూ భూపాలపల్లి ములుగు, హనుమకొండ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో పది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా గ్రామాలకు గ్రామాలు వరదలో మునిగిపోయి అనేకమంది మరణించారని, పశువులు గేదెలు మరణించి అనేక విధాలుగా నష్టపోయిన బాధితులకు సీపీఐ(ఎం) అండగా ఉంటుందని తెలిపారు. ఒకరోజు రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన వస్తువులు, బట్టలు, విరాళాలు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ద్వారా భూపాలపల్లి, ములుగు జిల్లాలకు పంపించనున్నట్టు చెప్పారు.



నకిరేకల్లో...

ప్రభుత్వం ప్రకటించిన వరద బాధితులకు 500 కోట్లు ఏమాత్రం సరిపోవని అవి 2వేల కోట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు, పిన్నపురెడ్డి మధుసూదన్రెడ్డి, భూతం అరుణకుమారి, కోట్ల అశోక్రెడ్డి, ఎండీ. ఇక్బాల్ సాజిద్, దండంపల్లి సైదులు, నకిరేకంటి సుందరయ్య, పల్లె నగేష్, నకిరేకంటి సత్తయ్య, పేరేపల్లి రాములు, దశరథ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

నల్లగొండ జిల్లా కేంద్రంలో వరద బాధితులకు నల్గొండ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడారు. వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి జిల్లా పార్టీకి



నల్లగొండ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, ఉప్పుల గోపాలు, బొల్లు రవీందర్, కోట్ల అశోక్ రెడ్డి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

కనగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో...



తిప్పర్తిలో...

భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వరద బీభత్సానికి నిరాశులయిన పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం 2 వేల కోట్లు రూపాయలు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. గురువారం కనగల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వరద బాధితుల సహాయార్థం ఒకరోజు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సైదులు, బ్రహ్మానందరెడ్డి, మంగమ్మ, విజయ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో...

భూపాలపల్లి ములుగు జిల్లాల్లో వరద బీభత్సానికి నిరాశ లయిన పేదలను ఆదుకోవడానికి గురువారం సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వరద బాధితుల సహాయార్థం ఒకరోజు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిక్షం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు భీమగాని గణేష్, గండమళ్ళ రాములు, దోంగరి వెంకన్న, జంజిరాల ఉమా, యాదయ్య, బిక్షం, సైదులు, కల్పన, సైదమ్మ, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్

నకిరేకల్ : భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వరద బీభత్సానికి నిరాశులయిన పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వం రూ. 2వేల కోట్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నకిరేకల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వరద బాధితుల సహాయార్థం ఒకరోజు విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, నకిరేకల్ టౌన్ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు చన్నబోయిన నాగమణి, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఒంటెపాక కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు బహు రోజు ఇందిర, సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు ఏర్పుల తాజేశ్వర్, గంధ మల్ల బాలస్వామి పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం అందించాలని కోరుతూ విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అర్రూరి శ్రీనివాసు, సీనియర్ నాయకులు పామనగుల్ల అచ్చాలు, శీలా రాజయ్య, కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ. కర్ణన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో వేదిక, వీఐపీలు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలన్నారు. అటవీ, వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదలశాఖ, పశు సంవర్ధకశాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్, పరిశ్రమల శాఖలు శకటాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖలు, అటవీ, సాగు నీటి పారుదలశాఖ, ఆర్ అండ్ బీ ఆయా శాఖలు సాధించిన ప్రగతిని తెలుపుతూ శకటాలు, స్టాళ్ల ఏర్పాటు చేయాలని చెప్పారు.



మిర్యాలగూడ

ఎస్పీ పోలీస్ బందోబస్తు, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరేడ్ గ్రౌండ్లో పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ నుండి రెండుకు మించకుండా, పెద్ద డిపార్ట్మెంట్ అయితే గరిష్టంగా ముగ్గురికి మించకుండా ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు డీఆర్ఓ కు పంపించాలన్నారు. మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి తెలుసుకోవాలి

మిర్యాలగూడ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటింగ్ యంత్రాల గురించి ప్రతి ఒక్కరు స్పష్టమైన అవగాహనను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని పరిశీలించారు. ఓటర్లకు ఏ విధంగా అవగాహన కలిగిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారానే ఎన్నికలను నిర్వహించనున్నట్టు, జిల్లాలోని ప్రజలకు కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీపాట్ల గురించి ప్రత్యక్షంగా తెలియ చేయడానికి, నియోజకవర్గ కేంద్రంలో ఈవీఎం డిమాన్స్ట్రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు వీటిని సందర్శించి ఓటింగ్, ఓటింగ్ పరికరాలను గురించి తెలుసుకోవాలని తెలిపారు. మిర్యాలగూడ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డీఆర్సీ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, డీటీ అనిల్ తదితరులు ఉన్నారు.

'రాజకీయ జోక్యం లేకుండా ఎంపిక చేయాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృత్తి సేవా కులాలకు ప్రకటించిన బీసీ బందును నిజమైన లబ్దిదారులైన సేవా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ గౌరవ సలహాదారుడు బండ శ్రీశైలం, జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన చేతి వృత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.15 రకాల వృత్తి సేవా కులాలను బీసీ బందు



పొందేందుకు అర్హులుగా గుర్తించిన కులాలలో గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ అనేకమంది వృత్తులు కొనసాగిస్తూ పాతకాలపు పద్ధతుల్లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాల్లో ఇలాంటివారు గుర్తింపుకు నోచుకోకపోవడం వల్ల వీరికి రావలసిన సంక్షేమ ఫలాలను రాజకీయ జోక్యంతో కొంతమంది అనర్హులు మాత్రమే లబ్ది పొందే అవకాశం ఉందన్నారు. నిజంగా ప్రభుత్వం పేదల అభివృద్ధి కోరుకుంటే రాజకీయాలకతీతంగా లబ్దిదారులను గుర్తించి ఈ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్, సైదులు, మోహన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 19,500 నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గ్రామపంచాయతీ కార్మికుల 29వ రోజు సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ



నాంపల్లిలో..

కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మరియమ్మ, పీరయ్య, వెంకన్న, ఖలీల్, చిట్టిమల్ల బిక్షం, నర్సింహ, గణేష్, లాలు, పర్షరాములు, హుస్సేన్, అంజయ్య, పీ.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : పంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నేటికీ 30వ రోజుకు చేరింది. నాంపల్లి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గురువారం మునుగోడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రవీందర్రెడ్డి, మండలంలోని స్వాములవారి లింగోటం సర్పంచ్ అంగరేకుల పాండు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షుడు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షుడు సుదనబోయిన వెంకటయ్య, సహాయ కార్యదర్శి గాదెపాక మరియమ్మ, ఉపాధ్యక్షులు రవి, కోశాధికారి యాదగిరి, సోషల్ మీడియా బాధ్యుడు స్వామి, ఎల్లయ్య, వెంకటయ్య, జపాల్రెడ్డి, ఉశయ్య పార్వతమ్మ, అరుణ, సైదమ్మ, సబిత, అలివేలు, శివ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మె పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన



తిప్పర్తిలో...

కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు శేఖరాచారి, మాడుగుల సైదులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శంషుద్దీన్, తుప్పరి యాదయ్య, కోడిదొడ్డి శ్యామలమ్మ, గడ్డం పెంటయ్య, లక్ష్మమ్మ, యాదమ్మ, భాగ్యమ్మ, జంగమ్మ, వెంకటమ్మ, అలంపల్లి బజార్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీ బంధు అమలు చేయాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో బీసీ బందు పథకం అమలు చేయాలని బీసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీ లే అని లెక్కలు చెప్పిన ముఖ్యమంత్రి దళిత బంధు, గిరిజన బందు తరహాలో బీసీలకు కూడా బీసీ బందు పథకం కింద పది లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్లపూడి శీను, బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి అజయ్, మిర్యాలగూడ చిలకల మురళియాదవ్, చిలకమరి ఇంద్రచారి, నియోజకవర్గ నాయకులు గంగాధర్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఈపీని రద్దు చేయాలి

నవతెలంగాణ-హాలియా



తక్షణమే ఎన్ఈపీని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్, కోరే రమేష్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్ఈపీ 20-20 నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని ప్రయివేట్, కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పి పేద విద్యార్థులని చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తుందని, తక్షణమే ఎన్ఈపీని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యారంగంలో డొల్లతనం బయటపడుతుందని భయంతో విద్యార్థి మీడియా రాజకీయ నాయకులను విద్యాసంస్థల్లోకి రానివ్వకూడదని ఆదేశాలను ఇవ్వడం ఆ ప్రజాస్వామిక చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ డివిజన్ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి సాయి, ఆలేటి చందు, గోపి, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఆగస్టు 15న హైదరాబాదులో జరిగే యాదవ యుద్ధభేరిని విజయవంతం చేయాలని కోరుతూ పురపాలక స్థానిక కనకదుర్గ సెంటర్లో యాదవ ప్రతినిధులు యుద్ధభేరి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.శేషు యాదవ్ మాట్లాడారు. ఆగస్టు 15న జరిగే యాదవ యుద్ధభేరిని విజయవంతం చేయాలని దీనికి ప్రతి యాదవ ప్రతినిధులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, కాటన్ వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, బెల్లి సత్తయ్య, అవిశెట్టి శంకరయ్య, ఏళ్ల శేఖర్, ఆవుల ఆనంద్, ఏల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పోరాట ఫలితమే రుణమాఫీ

- రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ చేసిన పోరాట ఫలితమే తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ ఆఫీసు నుండి రాజు చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ బహిరంగ సభలో రైతు డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీకి భయపడి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ గురించి ప్రకటన చేశారని చెప్పారు. ఎలక్షన్ల ముందు హడావిడిగా రుణమాఫీ చేయడం ఆంతర్యం ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉధృతమైన కార్యక్రమాలు చేస్తుందని భయపడి కేసీఆర్ వెంటనే రైతు రుణమాఫీ అమలు చేయాలని క్యాబినెట్ మీటింగ్లో తీర్మానం చేశారని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో రుణమాఫీ చేసినట్లయితే రైతు ఆత్మహత్యలు కొన్ని అయినా తగ్గేవని చెప్పారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేసినందుకు సంతోషిస్తున్నామని, ఇకపై గులాబీ పార్టీ చెప్పే కల్లబొల్లి కబుర్లను రైతులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపీపీ సునీత కృపయ్య, డీసీసీ జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిళ్ల శ్రీను, అర్జున్, పగిడి రామలింగయ్య, సర్పంచ్ కిరణ్, బెజ్జం సాయి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, మంత్రాల రుణాల్రెడ్డి, రవి నాయక్, క్రికెటర్ జానీ, గంధం రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హజార్ ఎంపీటీసీ ఇజ్రాయిల్, మాజీ ఎంపీపీ జిందా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్పల్లి తహసీల్దార్గా కార్తీక్

నవతెలంగాణ-నార్కట్పల్లి



నార్కట్పల్లి తహశీల్దార్గా జే.కార్తీక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో గరిడేపల్లి తహసీల్దారుగా పనిచేసే బదిలీపై నార్కట్పల్లికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ పూలి సైదులు బదిలీపై మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలో కేసీఆర్ హఠావో- తెలంగాణ బచావో కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, అర్హులకు ప్రతినెల రూ. 4000 పింఛన్, మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం తదితర పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బొంబాయి శ్రీను, కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు వంటేపాక కిరణ్, వంగూరి రాంప్రసాద్, ఏర్పుల రవి, ఇరుగు రవి, గడ్డపాటి నగేశ్, నల్లగొండ రాములు, యాతాకుల రవి, వాసు, శ్రీకాంత్, వంటేపాక యాదగిరి, నియోజకవర్గ మహిళ నాయకురాలు సంద్ర నాగమ్మ ఎర్పుల సునీత, వంటేపాక హేమలత, కృష్ణవేణి, స్వప్న, సంతోష, తులసి, వినోద, సైదమ్మ, మేడి సక్కుబాయి పాల్గొన్నారు.

భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- ఆర్డీఓ చెన్నయ్యకు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీలో 6వ వార్డ్ భూఆక్రమణలకుపాల్పడుతున్న అధికార పార్టీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు గురువారం స్థానిక ఆర్డీఓ బీ.చెన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో కాలనీ వాసులతో కలిసి ఎంపీటీసీ బెజ్జం సాయి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు సిద్ధునాయక్ మాట్లాడారు. ఆరో వార్డు అధికార పార్టీ నాయకుడు ఎస్. శ్రీనివాస్ అసలు పట్టాలను నకిలీలంటు చిత్రీకరిస్తూ భూములు విక్రాయిస్తున్నారని ఆరోపించారు. ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అంబటి వెంకటకృష్ణ, వంగాల శ్రీనివాస్ రెడ్డి, పసుపులేటి సైదులు, డీ. సైదులు, వంటెద్దు లక్ష్మారెడ్డి, భూపతిరెడ్డి, రామావత్ ఉనా, సత్యం, అరవింద్ లు పాల్గొన్నారు.

శిక్షణతో మెరుగైన ఫలితాలు

నార్కట్పల్లి : నిత్యం విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణతో మెరుగైన ఫలితాలు లభిస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ ఆరు రోజుల శిక్షణలో భాగంగా తెలుగు సబ్జెక్టు రెండవ రోజు గురువారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నందు సందర్శించి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు తెలుగు భాషలో ధారాళంగా చదవడం, రాయడంపై మెలకువలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు పై విద్యార్థుల తల్లిదండ్రులకు మరింత నమ్మకాన్ని కలిగించే విధంగా బోధనాభ్యాసం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రోర్స్ డైరెక్టర్ ఎం.కాశయ్య, కోర్సు ఇన్చార్జి వీ. కవిత, ఆర్పీలు పి.కృష్టారెడ్డి , రామచంద్రరెడ్డి, సి సిఓ బాజా మురళి, సి అర్ పి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చివ్వేంల

ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్, సూర్యాపేట శాసనసభ్యులు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు చివ్వేంల, వట్టి ఖమ్మం పహాడ్, తిరుమలగిరి, గాయంవారి గూడెంలోని రైతు వేదికల వద్ద బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్య నాగునాయక్, లచ్చిరాంనాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మునగాల

మునగాల జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం మండల పీఆర్‌టీయూ సభ్య త్వ నమోదు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అ ధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ మాట్లా డుతూ పెండింగ్ బిల్లును తక్షణమే పరి ష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల అసోసియే ట్ అధ్యక్షుడు పం దిరి రవీందర్ రెడ్డి, మండల శాఖ అధ్య క్ష, ప్రధాన కార్యదర్శులు కాసాని నాగే శ్వరావుగారు, మేకల మధుబాబు, జి ల్లా ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి , జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పప్పుల వీరబాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు లు కట్యూరి మధుసూదన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తీగల నరేష్ పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జునరెడ్డి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సహాయార్థం విరాళాల సేకరణ

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల అనేక ప్రాంతాలలో ఇండ్లు, పంట పొలాలతో పాటు, అనేక రకాల ఆస్తులను కోల్పోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జునరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం గురువారం పట్టణంలో చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల పట్ల బాధ్యతతో తమ వంతు సహాయంగా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా విరాళాల సేకరణ చేస్తుందన్నారు. వరదల్లో కొట్టుకుపోయి మరణించిన వారి కుటుంబానికి 25 లక్షలు చెల్లించాలని, ఇల్లులు కోల్పోయిన వారికి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని పంట పొలాలు నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.25వేల ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగురి గోవింద్, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, జిల్లెపల్లి నరసింహారావు, చిన్నపంగి నర్సయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, మందడి రాంరెడ్డి, వీరబోయిన రవి, నాని తదితరులు పాల్గొన్నారు.



మోతే : రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు వరదల మూలంగా ఇల్లు వ్యవసాయ పంటలతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, ఐద్వా మండల నాయకురాలు వెంకటమ్మ పుష్ప, నాగమ్మ, ఉపేందర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో గురువారం వరద బాధితుల సహాయార్థం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ యందు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వనం సోమయ్య, రాయిల రాజు కుమార్, నిర్మాల యాకయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అతలాకుతల మవుతున్న ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. వరద బాధితుల కోసం విరాళాలను సేకరించి బాధితులకు సహాయ సహాయపడాలనే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు యనగందుల విష్ణుమూర్తి, గడ్డం ఎల్లయ్య, దేవరాజ్, ముత్తయ్య, సీనియర్ నాయకులు ఓరుగంటి అంతయ్య రమేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : వివిధ కారణాల వల్ల కష్టనష్టాలలో ఉన్నవారికి నాటి నైజాం సర్కార్ నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వరద బాధిత కుటుంబాలకు సహాయనిధిగా విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు తొట్ల అచ్చయ్య గజ్జల కృష్ణారెడ్డి, పోలేపాక శ్రీనివాస్, బాణాల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్రానికి బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ -హుజూర్ నగర్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కు అనుకూలంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వం మందబలంతో బరితెగించి కార్మిక వ్యతిరేక బిల్లులను తెస్తుందని జాతీయ సంపద సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేటర్లకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు పెట్రోల్ గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలను పెంచి సామాన్యులను తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తుందన్నారు రాష్ట్రంలో కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీల మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు ఈనెల తొమ్మిది పదవ తేదీలలో జరిగే మహా ధర్నా పోస్టర్ను ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏఐ టియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి డి సుధాకర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టిప్రసాద్ ఇందిరాల వెంకటేశ్వర్లు రమేష్ శ్రీ వెంకన్న లక్ష్మయ్య సత్యానందం పాపారావు తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చివ్వేంల



మండలంలోని మున్యా నాయక్ తండా గ్రామపంచాయతి నివాసులు ధరావత్ లింగ నాయక్ గత నెల రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెయ్యి కోల్పోయారు. కుటుంబ పోషణ ఇబ్బంది కావడంతో గురువారం పరిస్థితి తెలుసుకున్న బంజారా సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బానోతు సురేష్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం లైఫ్ మెంబర్ లింగనాయక్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుజ్జి, వార్డ్ మెంబర్ నరేష్, గ్రామ యూత్ శ్రీను, లింగ, శ్రీను, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ స్తితిగతుల అనుభవం ఎంతో అవసరం

నవతెలంగాణ-పెన్ పహాడ్

అగ్రికల్చరల్ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ స్తితిగతుల అనుభవం ఎంతో అవసరమని గడ్డిపల్లి కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎస్ సుగంధి అన్నారు. గ్రామీణ కృషి అనుభవంలో భాగంగా సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్ కి చెందిన బియస్సి డిగ్రీ కోర్సు విద్యార్థినులు గ్రామీణ కుటుంబ స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా గ్రామాన్ని అధ్యయనం చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని దూపహాడ్ రైతు వేదికలో విద్యార్థినిలు గురువారం ఏర్పాటు చేసిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. ఈ సదస్సులో వారు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి గ్రామపటం, రైతులు, మహిళా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్యము, పరిసరాల పరిశుభ్రత గురించి చిత్రాల రూపంలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, సర్పంచ్ బిట్టు నాగేశ్వరావు, ఏఈఓ గోపి, ఇంచార్జి ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ నరేష్, ఏపిఓ రవి, ఈసీ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి విజయ్, రైతులు లక్ష్మీనర్సయ్య, శ్రీను, సైదయ్య, స్వర్ణ, శ్రీనివాసరెడ్డి, విద్యార్థినులు దీపికారెడ్డి, శివాని, శ్రావణి, భాగ్యశ్రీ, దివ్య వైష్ణవి, మనోజ్ఞ, శ్వేతా, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుగా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల తహసీల్దారుగా మందడి మహేందర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న అమనగంటి శేషగిరిరావు యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లగా కొండమల్లేపల్లి మండలం తహసీల్దార్‌గా పనిచేస్తున్న మహేందర్ రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు పద్మ, ఆర్ఐ సుందరి మట్టయ్య, కృష్ణారెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ఉచిత పశువైద్య శిభిరం ప్రారంభం

నేరేడుచర్ల : మండలంలోని పెంచికలదిన్నె గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిభిరాన్ని నేరేడుచర్ల జడ్పీటీసీ రాపోలు నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం56 ఆవులు, 568గేదెలకు టీకాలు, 108దూడలకు టీకాలు వేసినట్లు పశువద్యాధికారి బీ. రవినాయక్, తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్న ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, సిబ్బంది నర్సింహాచారీ, సబేర, స్వప్న, భాస్కర్, గోపాలమిత్రలు రామయ్య, సైదులు, భుజంగరావు, సాయి కృష్ణ, పాడిరైతులు నర్సింహారావు, సుధాకర్ రావు, అరిబండి రమేష్, కోడి సోములు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలనీ కోరుతూ ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 4న శుక్రవారం జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు పిలుపునిచ్చారు. గురువారం వారు సిహెచ్ఓ బిచ్చు నాయక్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.

ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక 26, 27 వార్డుల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - యూత్ డిక్లరేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల పేద ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధ వహించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని చెప్పారు. ప్రతి అర్హులైన పేదవాడికి రేషన్ కార్డు, వృద్ధులకు 4,000 రూపాయల పెన్షన్, గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, నిరుద్యోగులకు ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, రైతులకు ఉచిత విద్యుత్తు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర, గృహిణులకు 500 కే గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, గోదాల రంగారెడ్డి, నామ ప్రవీణ్, జానకిరామ్ నాయక్, శనగాని రాంబాబుగౌడ్, కృష్ణ, పిల్లల రమేష్ నాయుడు, స్వామి నాయుడు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



హుస్సేన్, రమేశ్‌లకు నివాళులు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కోటియా నాయక్ తండ గ్రామానికి చెందిన బానోతు హుస్సేన్, చింతలచెరువు గ్రామానికి చెందిన బైరబోయిన రమేష్ ఇటీవల మరణించారు. గురువారం వారి దశ దిన కర్మలలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామూర్తి యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రంగినేని లక్ష్మణరావు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్‌గౌడ్, ఆంగోత్ బచ్ సింగ్, చల్లా రామారావు, టీ.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లేని గ్రామంగా తండాను తీర్చిదిద్దటమే లక్ష్యం

నవతెలంగాణ -పాలకీడు

వంద శాతం మౌళిక సమస్యలు లేని గ్రామ పంచాయతీ గా బెట్టే తండాను తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ గ్రామ సర్పంచ్ మాలోతు మోతిలాల్ నాయక్ అన్నారు. గురువారం బెట్టే తండా గ్రామం లో సీసీ రోడ్డు నిర్మాణానికి జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నిధుల నుండి రూ 5 లక్షలు మంజూరు కాగా, పనులు ప్రారంభించారు. గ్రామంలో దాదాపు అన్ని వీధులలో సీసీరోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. అంతేకాకుండా గ్రామం నుండి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రహదారులను సైతం రైతుల కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగు పరచామన్నారు.కోరిన వెంటనే నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ దీపికా యుగంధర్ రావు, సహకరించిన నల్లగొండ పార్లమెంటు సభ్యులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు హథిరాం ,



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేష్ , ఎయిర్ పోర్ట్ ఉద్యోగి, బండావత్ సోమ్లా నాయక్ , నాయకులు శివాజీ, బాలు , శివాజీ , నాని , సీతారాములు , వినోద్ , కిషన్ శ్రీను , రమణ తదితరులు పాల్గొన్నారు.



యాత్రను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 6 నుండి చేపట్టనున్న ధర్మార్జున్ ప్రజా ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమా శంకర్, జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్యయాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాబోయిన కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక జన సమితి కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు బంధన్ నాయక్, తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు బొడ్డు శంకర్‌గౌడ్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చల కూరి గోపి, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మూడు మల్సూర్, పట్టణ కన్వీనర్ దేవత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో కోదాడను ప్రథమ స్థానంలో నిలపాలి



- మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ- కోదాదరూరల్

స్వచ్ఛ సర్వేక్షన్ లో కోదాడను ప్రథమ స్థానంలో నిలపాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక లారీ అసోసియేషన్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ పై ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆయనమాట్లాడారు. దేశవ్యాప్తంగా జరిగే స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో భాగంగా తమ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు అందరూ సహకరించి సర్వేలో భాగస్వామ్యులై కోదాడను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సహకరించాలన్నారు. లారీ అసోసియేషన్ నాయకులు వారిని శాలువా పూలబోకెతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, రాష్ట్రఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు, మాజీ అధ్యక్షులు గుండపునేని నాగేశ్వరరావు, కౌన్సిలర్ మదర్, యలగందుల నరసయ్య విలాస కవి నరసరాజు, కొల్లు ప్రసాద్, పెద్ది అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాణదాత కుటుంబాన్ని సన్మానించిన మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ- పాలకీడు

తాను చనిపోతూ అవయవ దానం చేసి నలుగురు ప్రాణాలు కాపాడిన మండల వాసి కుటుంబాన్ని, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హైదరాబాదులో సన్మానించారు. బొత్తలపాలెం గ్రామానికి చెందిన నరెడ్ల సూరిబాబు(9) గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో ప్రణపాయస్థితిలో ఉండగా ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు. వైద్యులు బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించారు. అతను కోలుకునే అవకాశం లేకపోవడంతో, జీవన్దాన్ ట్రస్ట్ కౌన్సిలింగ్ తో కుటుంబ సభ్యులు అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారు. కుటుంబం పేదరికంలో ఉండి,తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయినప్పటికీ, వారి కుమారులు అవయవదానానికి ఒప్పుకోవడం గొప్ప విషయం అన్నారు. తద్వారా నలుగురు ప్రాణాలు కాపాడగలిగామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భార్య నరెడ్ల లక్ష్మి, కుమారులను అభినందించారు.

రైతుబీమా దరఖాస్తుకు రేపు చివరితేదీ

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండలంలోని వివిధ గ్రామాలకు చెంది జూన్ 18వ తేదిలోపు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన అర్హులైన రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 5న మండల వ్యవసాయ అధికారి బి కృష్ణసందీప్ తెలిపారు. దరఖాస్తు చేసుకోదలచిన అర్హులైన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ జిరాక్స్ లను దరఖాస్తు ఫారంతో జతచేసి స్వయంగా స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు.



ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

నవతెలంగాణ-అర్వపల్లి

ఆయిల్ పామ్ తోటల సాగుతో నెల నెలా ఆదాయం పొందవచ్చునని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు అన్నారు. మండలం కొమ్మల గ్రామంలోఆయిల్ పామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రాజు ప్రారంభించారు. కొమ్మల గ్రామానికి చెందిన రైతు మారుపాక జనార్ధన్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ లను ఉపయోగించుకొని రైతులు ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలని కోరారు. ముప్పై సంవత్సరాలు పంటను అందించే దీర్ఘకాలిక పంటను సాగుచేసి నెల నెలా ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు డాక్టర్ మారుపాక జనార్ధన్ ,మారుపాక స్పందన తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ఖర్జూర చెట్లు పంపిణీ

నవతెలంగాణ-మోతే

మండల కేంద్రము తో పాటు రాఘవపురం ఎక్స్ రోడ్డులో గురువారం ఖర్జూర చెట్లు కల్లుగీత కార్మికులకు ఆప్కారి సిఐ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగమణి, కానిస్టేబుల్స్ అనిల్, శీను, సోమిరెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి బట్టి పెళ్లి నాగ మల్లయ్య, గీత కార్మికులు దుశర్ల ప్రకాశం, కారింగుల జానయ్య, కోల లింగయ్య, అర్వపల్లి లింగయ్య, కోలా అచ్చాలు, మండవ శ్రీను, బట్టిపెళ్లి ముత్తయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రిభువనగిరి
శుక్రవారం 04ఆగస్టు 2023

యూత్ కాంగ్రెస్ చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా శేఖర్ గౌడ్

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన మాదగోని శేఖర్ గౌడ్‌ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. నా నియమకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి నాయకత్వంలో గురువారం .తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో సుమారు వందమంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చింతల రామచందర్ పొలం రామదాస్ పోలింగ్ల ముత్యాలు సాయిలు జనార్దన్ యాదయ్య లింగస్వామి రాజేష్ రాములు తదితరులు ఉన్నారు .



నాసిరకంగా శ్మశాన వాటిక పనులు

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రూ.కోటి నిధులతోశ్మశాన వాటిక పనులను కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని, పనులన్నీ నాసిరకంగా ఉన్నాయని అఖిలపక్షం నాయకులు తెలిపారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం శ్మశాన వాటిక పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశాన వాటికలో చేపట్టిన గదులు, సీసీ రోడ్డు నాణ్యత లేకుండా నిర్మించారని, నాణ్యత లేకపోవడంతో గదుల గోడలు పగుళ్లు వచ్చాయని తెలిపారు. నాణ్యత లేకపోవడంతో పవర్ బర్నింగ్ గది పైకప్పు రేకులు ఎగిరిపోయాయని, ఏయే పనులు ఏ విధంగా చేయాలో అన్న సమగ్ర సమాచారం అధికారులు ఇవ్వడం లేదని తెలిపారు. శ్మశాన వాటిక పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేయాలని, నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, పనులు నాణ్యతగా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గుండగోని రామచంద్రు, బయ్యని రాజు, బొల్లు యాదగిరి, కారుపోతుల వెంకన్న, ఎండి. గాలిబ్, కె.బాలరాజు, శ్రీనివాస్, బి.రవి తదితరులు పాల్గొన్నారు..



తహసీల్దార్ అంజిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన ఎస్.అంజిరెడ్డిని గురువారం తిమ్మాపురం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఉడుత శారదా అంజనేయులు, ఉప సర్పంచ్ ఎఢ్ల దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనూరాధ మాట్లాడుతూ బీఎన్ తిమ్మాపురం గ్రామం బస్వాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురవుతుందని, తమ మా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషిచేయాలని, హుస్నాబాద్ వద్ద కేటాయించిన ప్లాట్లలో ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇప్పించాలని కోరారు. తహసీల్దార్ స్పందిస్తూ కలెక్టర్ తో చర్చించి ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇప్పించడానికి కృషి చేస్తానని సాధ్యమైనంత త్వరగా మీ సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంకేన ప్రభాకర్ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్ కుచ్చుల భిక్షపతి దొంకేన నర్సింహ పాల్గొన్నారు.



సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ -బొమ్మలరామారం


మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఆవరణలో సంక్షేమ హాస్టల్లో సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం సమరభేరి ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడీయా రాజు మాట్లాడుతూ ఈనెల 5నుండి10 వరకు జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర 400 కిమీ తిరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు అఖిల్, గణేష్,శివ రాం,రాజ శేఖర్, ప్రశాంత్,జగన్,రాజు, సంజయ్,శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -వలిగొండ రూరల్

భవన నిర్మాణ కార్మిక సంఘం ఎం తుర్కపల్లి నూతన గ్రామ కమిటీని భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా నాయకులు రాధారపు మల్లేశం ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా బుర్ర లక్ష్మీనరసింహ, అధ్యక్షునిగా తోటకూర మహేష్, ఉపాధ్యక్షునిగా ఉప్పుల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా మాసంపల్లి తిరుమలేష్, సహాయ కార్యదర్శిగా మాసంపల్లి శ్రీరాములును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ, భవన నిర్మాణకార్మికులు ఎన్నో పోరాటాలు నిర్వహించి వెల్ఫర్ బోర్డు సాధించుకోవడం జరిగిందని అన్నారు. బోర్డు ద్వారా 50సంవత్సరాలునిండిన కార్మికుల కు వృధాప్య పింఛన్ 3000రూపాయలు ఇవ్వాలని, ఉచిత బైకులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాసంపల్లి చెట్టయ్య, బట్టు ఎల్లయ్య, శ్రీశైలం, నరేష్, ఎలేందర్, యాదయ్య, మచ్చ గిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలీల వాటా దక్కించుకునే వరకు పోరాటం

నవతెలంగాణ -ఆలేరు టౌన్

రానున్న ఎన్నికల్లో పద్మశాలిల రాజకీయంగా జనాభా నిష్పత్తి ప్రకారం, వాటా దక్కించుకునేందుకు పోరాటం ఉధృతం చేస్తామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావు అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని సిల్క్ సొసైటీ లో గురువారం టిపిపిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 18 నియోజకవర్గాల్లో రాజకీయ చైతన్య యాత్ర కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 3న సరూర్ నగర్ ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పద్మశాలీ లు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం బహిరంగ సభకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటుక రూప, రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొల్ల శివశంకర్, మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, రాష్ట్ర ఈసీ మెంబర్ గుండు జగన్మోహన్, జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశ్వర్లు, జిల్లా మీడియా కన్వీనర్ చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకింది మురహరి జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు పాము అనిత, చింతకింది రామానుజం, చింతకింది ప్రకాష్, చింతకింది చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ- భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.అనంతరం యాదగిరిగుట్ట మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. హరితహారం, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి లక్ష్యాలను నెరవేర్చాలని మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్ రెడ్డిని ఆదేశించారు.

కాల్వపై బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని ముత్తిరెడ్డి గూడెం చెరువు, ఇతర ప్రాంతాల నుండి వస్తున్న నీటితో రైతులు, గీత కార్మికులు, పాడి, కూరగాయల,పండ్ల తోటల రైతులు అంతరోల్ల బావి దగ్గర ఉన్న కాలువ దాటలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతులతో కలిసితో కలిసి కాల్వను పరిశీలన చేసి, అనంతరం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నర్సింహమాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెంలోని సుమారు 85 మంది పాడి, కూరగాయల , పండ్ల తోటల , వరి ధాన్యము, వాణిజ్య పంటలైన పత్తి,కంది రైతులకు సంబంధించిన 750 ఎకరాలను పైగా భూములను కలిగి ఉన్నారని, 50 మంది గీత కార్మికులు రోజు తాటి,ఈత చెట్లకు కల్లు తీసుకొని జీవిస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు. బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం గుట్టల ద్వారా వచ్చిన నీటితో కాల్వ మొత్తం పెద్ద ఎత్తున నీటి ప్రభావం పెరిగి ఉన్న కాలువ పైపులు



కొట్టుకుపోయి రైతులు, వృత్తిదారులు కాల్వ దాట లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ , సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు కొండ అశోకు , సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుంట్ల చొక్కా కుమారి, రైతులు జక్కుల యాదగిరి, అంతరి జయప్రద, అంతరి మల్లేశం, బోనగిరి జమ్మయ్య, బోనగిరి బాలయ్య, శెట్టి నరసింహ,మాకొల్ల సత్తయ్య, కొండమడుగు గౌరయ్య, జక్కుల శ్రీశైలం, అంతర సత్తయ్య, అంతరి అశోక్, అంతరి పాండు, పల్లేపాటి దానయ్య, మెరుగు హరినాద్, రమేష్ లు పాల్గొన్నారు.

సరస్వతి అందరిది...లక్ష్మీ కొందరిది



- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

సరస్వతి అందరిది...లక్ష్మీ కొందరిది అని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం పట్టణకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన తొమ్మిది మంది విద్యార్థినులకు ప్రోత్సాహకంగా తన సొంతంగా ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున బహుమతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ర్యాంకుల పంట పండిస్తూ సరస్వతి నిలయంగా పాఠశాలను నిలుపుతున్నారన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి, ఉన్నత స్థానంలో నిలిపి స్ఫూర్తిప్రదాతలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ మేరకు ప్రతి సంవత్సరం 10/10 జీపీఏ సాధించిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల చొప్పున అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజిని, పాఠశాల ఛైర్మన్ చింతల సాయిలు, కౌన్సిలర్లు బండమీది మల్లేశ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, కానుగుల వెంకటయ్య, ఎమ్‌డి.ఖలీల్, వీరమల్ల యాదయ్యగౌడ్, కానుగు శేఖర్, సిలివేరు శ్రీశైలం, రాకేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు

నవతెలంగాణ- ఆలేరు టౌన్

దేశంలోనే రైతు పక్షపాతిగా నిలిచి పని చేస్తున్నది, ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ,మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. పట్టణంలో గురువారం షాదీ ఖానా (వైయస్స ఎస్) గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయమన్నారు. రుణాలు కట్టలేక బాకీలు పాలైన పేద రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కు పల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పో రెడ్డి శ్రీనివాస్, పురపాలక చైర్మన్ వస్పరి



శంకరయ్య , పుట్ట మల్లేశం , గంగుల శ్రీనివాసు, బోట్ల పరమేశ్వర్,వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు , బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలేరు పెద్దవాగులో వ్యర్థాలు



- కంపుకొడుతున్న రహదారి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పెద్దవాగులో పట్టణంలోని వ్యర్థాలు వేస్తుండడంతో ఆలేరు పట్టణంలో కనకదుర్గ ఆలయం ముందు నుండి సిద్దిపేట వైపు వెళ్లే దారి వెంట దుర్గంధం దుర్వాసన వెదజల్లుతోంది. పురపాలక సంఘంలో ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలు ఆలేరు పెదవాగులో వేస్తుండడంతో , పెద్దవాగులో కలుషితంగా మారింది . పట్టణంలోని రామసముద్రం వద్ద పురపాలక సంఘ అధికారులు డంపింగ్‌యార్డు ఏర్పాటుచేసినప్పటికీ పట్టణంలోని పెదవాగు వద్ద చెత్త సేకరిస్తున్న వారు వ్యర్థాలు పడేస్తున్నారు.దీంతో పాదచారులకు,వాహనదారులకు దుర్వాసన కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు.పట్టణంలోని 12 వార్డుల చెత్తాచెదారం డంపింగ్‌యార్డుకు తీసుకెళ్లకుండా పెద్దవాగులో వేయడమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వెంటనే డంపింగ్‌యార్డు వద్దనే, పట్టణంలో సేకరించిన చెత్తను తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పురపాలక శాఖ అధికారులు ఉన్నతాధికారుల సూచనల మేరకు, గతంలో రామసముద్రం వద్ద డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తూ స్థలం కేటాయించినప్పటికీ , అక్కడి రైతులు వ్యతిరేకిస్తూ కలెక్టర్ ను,రెవెన్యూ శాఖ అధికారులను, మున్సిపల్ శాఖ అధికారులకు మా పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ వద్దంటూ వినతులు అందజేశారు. దీంతో పట్టణంలో ఎస్సీ కాలనీ వద్ద డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామనుకున్నా, పురపాలక శాఖ అధికారులకు, కాలనీవాసులు డంపింగ్‌యార్డ్ మా వద్ద వద్దని వ్యతిరేకించారు. ప్రభుత్వ స్థలం మరొకచోట లేదంటూ అధికారులు చెబుతున్నారు.పట్టణానికి దూరంగా డంపింగ్‌యార్డు కోసం స్థలాన్ని గుర్తించి డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

వరదలతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారమివ్వాలి

- తెగిపోయిన రోడ్లు,కల్వర్టుల మరమ్మత్తులు చేయాలి
- సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్

నవతెలంగాణ-గుండాల



మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల నష్టపోయిన వరి పంటకు 10 వేలు,వాణిజ్య పంటలకు రూ.20 వేల నష్టపరిహారం ఇవ్వాలని, తెగిపోయిన రోడ్లు,కల్వర్టులకు మరమ్మత్తులు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల డిప్యూటీ తహశీల్దారు దాస శ్రీనివాస్ కు సీపీఐ (ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగుండాల నుండి నూనెగూడెం వెళ్లే బిక్కేరు వాగు పై ఉన్న బ్రిడ్జి మధ్య గండి పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారిందన్నారు.వస్తాకొండూరు- పెద్ద పడిశాల మరియు మరిపడిగ-సీతారాంపురం గ్రామాల మధ్య కల్వర్టులు దెబ్బతిన్న కారణంగా వాగు ప్రవహిస్తే ఆయా గ్రామాలకు వారం రోజులపాటు రాకపోకలు నిలిచిపోతున్నవి.బీటీ రోడ్లు పూర్తిగా కంకర తేలి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై క్షేత్రస్థాయిలో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం చేత రైతులకు నష్టపరిహారం,తెగిపోయిన కల్వర్టులు,రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, యండీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

నవతెలంగాణ - భువనగిరి

తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం జరుపుకుంటున్న దృష్ట్యా భువనగిరి మండలం రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా కలెక్టర్ పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నులి పురుగుల నిర్మూలనకు తల్లితండ్రులు సంవత్సరం నుండి 19 ఏండ్లలోపు తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని తెలిపారు. జిల్లాలో 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 901 అంగన్వాడీ కేంద్రాలు, 737 ప్రభుత్వ పాఠశాలలు, 157 ప్రైవేట్ పాఠశాలలు, 29 జూనియర్ కాలేజీలు, 28 ప్రైవేట్ కాలేజీలు, 3 టెక్నికల్ కాలేజీలు, 2 ఒకేషనల్ కాలేజీలకు సంబంధించి మొత్తం ఒక లక్షా 72 వేల 285 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, భువనగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, స్థానిక కౌన్సిలర్ అరుణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిపూర్ణాచారి, డాక్టర్ వినోద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు



దేశవ్యాప్తంగా రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

నవతెలంగాణ- భువనగిరి రూరల్

దేశవ్యాప్తంగా తెలంగాణ మాదిరి రైతు సంక్షేమం అందించేందుకు దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ ఉన్నారని భువనగిరి మండలం తాజ్‌పూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. గురువారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు తాజ్పూర్ గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ప్రజలకు తెలంగాణ రైతాంగానికి ఏ సందర్భంలో ఏం కావాలో ముఖ్యమంత్రి కేసీఆర్ కి తెలుసని తెలంగాణ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మారపు సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి, మరియు , వార్డు సభ్యులు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతులు. పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కాందీశీకుల భూమి నిరుపేదలకు పంచాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం రెవెన్యూ పరిధిలోని 401 ఎకరాల కాందీశీకుల భూమిని అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం స్వాధీనపర్చుకొని భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీచేయాలని డిమాండ్‌చేస్తూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జగన్నాథరావుకు వినతిపత్రం అందజేశారు. కాందీశీకుల భూమిని ప్రభుత్వం స్వాధీనపర్చుకొని మండలంలోని భూమిలేని నిరుపేదలకు పంపిణీచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, ప్రధానకార్యదర్శి బత్తుల శ్రీహరి, నాయకులు మల్కాపురం నర్సింహ, మాదగోని శేఖర్‌గౌడ్, పందుల రాజేశ్‌గౌడ్, రాచకొండ భార్గవ్, బొమ్మ మైసయ్య, పన్నాల రాజిరెడ్డి, నల్లంకి వెంకటేశ్‌గౌడ్, తగరం నాగరాజు, ఎర్ర శంకర్, ఎమ్‌డి.ఎజాజ్ పాషా, ఊదరి యాదయ్య, ఉప్పరగోని అంజయ్య, కడుపు ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రమాద బాధితులను పరామర్శించిన హరి శంకర్ గౌడ్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఇటీవల వేర్వేరు ప్రమాదాలలో తీవ్రంగా గాయపడి , మేడిపల్లి లోని కాకతీయ హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఆకుల వెంకటేష్ ని, రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చింతకింది అనిల్‌ను గురువారం సుధా గాని ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ పరామర్శించారు.ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లును కోరారు. ఈ కార్యక్రమంలో సుధ గాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



బతుకు బండి లాగుతూ...

నవ తెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన పస్తం కనకయ్య రాజ్యలక్ష్మి దంపతులు బతుకుదెరువు కోసం ఊరురా తిరుగుతూ ఇనుప చువ్వలు, పేపర్లు ,ప్లాస్టిక్ డబ్బాలు, ఖాళీ సీసాలు విక్రయిస్తూ 10 ఏండ్ల నుంచి జీవనం వెళ్లదీస్తున్నారు గురువారం పాముగుంట పెద్దవాగు ఎత్తు ప్రదేశం వద్ద కాళ్లకు చెప్పులు సైతం లేకుండా నాలుగు చక్రాల బండిని ఎంతో దూరం నుంచి కష్టపడి బతుకు బండి లాగుతున్నది దారిన పోయే చూసిన వారంతా వీరి ఎంత కష్టం రా అయ్యో పాపం అనుకుంటూ వెళుతుండడం కనిపించింది.

తహసీల్దార్‌గా శేషగిరి రావు

నవ తెలంగాణ - అడ్డగూడూరు

మండల తహసీల్దార్ జి. దశరథ బదిలీపై వెళ్లగా అమ్మనగంటి శేషగిరి రావు నూతన తహసీల్దార్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు .తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,వీఆర్‌ఏలు శాలువా కప్పి స్వాగతం పలికారు.

తహసీల్దార్‌గా శ్రీనివాసరావు

నూతనకల్ :మండల నూతన తహసీల్దారిగా పీ.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన బదిలీ నిమిత్తం ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇతర సమస్యలను తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

సూర్యాపేట కలెక్టరేట్: జిల్లాలో ఇప్పటివరకు రైతు బీమా చేసుకొని రైతులు, అలాగే నూతన పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావు నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న రైతులు భిమాకు అర్హులని తెలిపారు. దీనికిగాను ఈ నెల 5 చివరి తేదీ కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అర్హులైన రైతులందరూ దరఖాస్తులు ఏఈఓలకు అందజేయలని పేర్కొన్నారు.

తహసీల్దార్‌గా శ్రీనివాసులు

అర్వపల్లి: అర్వపల్లి మండలం తహసీల్దార్‌గా విధులను నిర్వహిస్తున్న యాదగిరిరెడ్డి బదిలీపై తుంగతుర్తికి వెళ్లగా ఆయన స్థానంలో నూతన తహసీల్దారుగా జకర్త శ్రీనివాసులు బాధ్యతను స్వీకరించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండీ సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

రక్తదానం చేయండి

మఠంపల్లి:ఈనెల 5న మండలంలోనినాగార్జున సిమెంట్ పరిశ్రమ ఆర్ ఆర్ ఎం ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని పరిశ్రమ డాక్టర్ జె.శ్రీహరిరావు గురువారం తెలిపారు.ఏసీబీరంలో యువకులు, ఉద్యోగులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.



తల్లిపాల అవగాహన ర్యాలీ

హుజూర్‌నగర్:తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని అంగన్వాడి ఐదవ పరిధిలో టీచర్ ఆకులు రజని ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 16వ వార్డు కౌన్సిలర్ కారింగుల విజయ మాట్లాడుతూ పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు బిడ్డకు ఎంతో క్షేమకరమన్నారు తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు స్త్రీలలో తల్లిపాల గురించి మరింత అవగాహన పెంపొందించాలన్నారు ఈ కార్యక్రమంలో పులి సుజాత వేళ్ల సుజాత గోలి మాధవి వి సుజాత ఉమా జి మౌనిక రాజేశ్వరి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ- సూర్యాపేట

ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వాసు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, పెన్ పహాడ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల అంజయ్యయాదవ్, మామిడి ఉదయ్, ఏర్పుల రాజు, సురేష్‌యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, రైతులు,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మిర్యాల, తాళ్ల సింగారం, గ్రామాలలో రైతు వేదికల వద్ద రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ , సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, పన్నాల సైదిరెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రైతులకు రుణ మాఫీ చేసిన మహా నేత, రైతు భాందవుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని జిల్లా రైతు బందు సమితి అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి కార్యకర్తలతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వివిధ గ్రామాల సర్పంచులు దామెర్ల వెంకన్న, వెలుగు వెంకన్న, ఎంపీటీసీలు సిరంశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం రైతులకు రుణమాఫీ ప్రకటించిన శుభ సందర్భంగా గురువారం తిరుమలగిరి మండలం తొండ రైతు వేదిక వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత, వంగాల దానయ్య, గోపన్న, రామాంజనేయులు, గొలుసుల మల్లయ్య, మహమ్మద్ షకీల్ పాషా ఏమోజు, రవీందర్ వేల్పుల లింగన్న, దయా యాదవ్, మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నాని, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మావిదాల రైతు వేధికలో..

రైతు రుణమాఫీ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల పరిధిలోని మామిడాల రైతు వేదిక వద్ద రైతుల ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, వైస్ ఎంపీపీ బోడ్డు సుజాత సైదులు, మామిడాల సర్పంచ్ బెడిధ కరుణాకర్, లింగాల సురేష్, కొమ్ము శ్రీను, అనగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ఖాన డాక్టర్ శిరీష, టీచర్లు మురళి, సుస్మిత, శ్రీలత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతి అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండ సైదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో పీఏసీఎస్ కార్యాలయం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేస్తానని చెప్పిన మాట ప్రకారం లక్షరుణమాఫీ చేస్తున్నందుకు రైతులు ఘనంగా పలాభిషేకం చేసుకుంటున్నారు .ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ సురేష్ చిలుకూరు పీఏసీఎస్ చైర్మెన్ అలస కాని జనార్ధన్ కస్తూరి సైదులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లు పుట్టపాక పిచ్చయ్య నెల్లూరు నాగేశ్వరరావు సంఘం సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్:రైతు సంక్షేమమే సీఎం కేసిఆర్ ధ్యేయమని జడ్పీటిసి మామిడి అనితఅంజయ్య అన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రలోని రైతువేదిక వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, చిట్టెపు నారాయణ, ఉరికొండ రాధాకృష్ణ, వివిధ గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మునగాల: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం మునగాల పీఏసీఎస్ కార్యాలయంలో కెసిఆర్ చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల. తాడువాయి.సింగిల్ విండో చైర్మెన్లు కంది బండ సత్యనారాయణ, తొగరు సీతారాములు,నాయకులు తొ గరు రమేష్,అజయ్ కుమార్, వుప్పుల యుగంధర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి నాగిరెడ్డి, మునగా ల సొసైటీ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి, ,గన్నా నర్సింహారావు, దొంగరి శ్రీనివాస్,మును కుంట్ల లింగయ్య పాల్గొన్నారు.

నులి పురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



- జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

నవతెలంగాణ- కోదాడరూరల్

నులి పురుగుల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి గురువారం అన్నారు. నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి పరిశీలించారు. ఇందులో భాగంగా 1 నుండి 19 సంవత్సరముల వయస్సు కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యవంతమైన పిల్లల కోసం అల్బెండజోల్ మాత్రలు వేయించండి అనే నినాదంతో మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ నెల 3న గైర్హాజరైన వారికి తిరిగి 10న మాత్రలు వేస్తామని, ఈ టాబ్లెట్ మింగుటం వలన పిల్లల చిన్న ప్రేగులో ఉన్న నులిపురుగులు నట్టలు చనిపోతాయని కావున ప్రతి ఒక్కరూ మాత్రలు మింగడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు , ఆరోగ్యశాఖ సిబ్బంది సురేంద్ర, జయమ్మ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ :మండలంలోని ఏపూర్ గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్జండ్ జోల్ టాబ్లెట్లను వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమ్య, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఏఎన్ఎం సంతోష ,ఆశ వర్కర్‌లు సరస్వతి, జ్యోతి, సునిత తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేసే ఉచిత నులి పురుగుల నివారణ మందులను ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా నులిపురుగు మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ, గిరిధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జోడి లింగారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, ప్రాథమిక వైద్య అధికారిని ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం తిరుమలగిరి మండలం తొండ ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ నెమరు గొమ్ముల స్నేహలత సురేందర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. అనంతరం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్ఓ బిచ్చు నాయక్, సూపర్వైజర్ రామచంద్ర,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్:పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రక్తహీనత నివారణే లక్ష్యంగా నిర్వహించిన నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం హుజూర్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు మండల వైద్యాధికారి సన ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ సనా మాట్లాడుతూ రక్తహీనత సమస్య అన్నారు విద్యార్థులకు రక్తహీనత నిర్మూలన దిశగా మండల వ్యాప్తంగా 48 అంగన్వాడి పాఠశాలలు 33 ప్రభుత్వ పాఠశాలలు 13 ప్రైవేట్ మరియు మూడు జూనియర్ కళాశాలలో 11 873 లక్ష్యానికి గాను పదివేల 600 87 మందికి మాత్రలు మింగించినట్టు తెలిపారు ఈరోజు పాఠశాలకు రాని విద్యార్థులకు 10వ తేదీన ఈ మాత్రలను ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పిహెచ్ఎన్ నూర్జహాన్ హిందీ రాల రామకృష్ణ హైమావతి సీత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రభాకర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : జాతీయ నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా లింగగిరి ఉన్నత పాఠశాల నందు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ,మండల వైద్యాధికారి డాక్టర్ సన ఆల్ బెండోజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్‌బెండోజోల్ మాత్రలను మింగించడం వలన పిల్లల్లో నులిపురుగులు రాకుండా నియంత్రివచ్చునని పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఆల్బెండోజోల్ మాత్రలు ఉపకరిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్, హెచ్ఈఓ ప్రభాకర్, విజయలక్ష్మీ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు:జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాలకవీడు మండల కేంద్రములోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అల్బాండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, ఎంపిటిసి మీసాల ఉపేందర్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోఆరీఫ్ ప్రధానోపాధ్యాయులుబాలు నాయక్, ఉపాధ్యాయులు రామానుజం, శ్రీనివాస్, సైదులు ఆరోగ్య సూపర్వైజర్ జయమ్మ , వైద్య సిబ్బంది నాగరాజు,విజయసుశీల, అంజలి,వరలక్ష్మి, స్వాతి పాల్గొన్నారు.

మునగాల : జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం క స్తూర్బా గాంధీ. మోడల్ స్కూల్. జడ్పీ హైస్కూల్లో ని విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆల్బెండ జోల్ టాబ్లెట్లను మిం గించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ పాఠశాలల ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

బాలరాజును పరామర్శించిన ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలం లోని కొల్లూరు గ్రామానికి చెందిన మంద బాలరాజు ని కొల్లూరు కామన్ దగ్గర ఆటో డీ కొట్టడంతో ప్రమాదానికి గురై ఇంటి దగ్గర రిలాక్స్ తీసుకున్న సమయంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగం ఉపేందర్ రెడ్డి గురువారం పరామర్శించి మనోధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపల్ రెడ్డి,మాజీ సర్పంచ్ శంకరయ్య,భాస్కర్,పాల సెంటర్ డైరెక్టర్ భిక్షపతి, గణేష్,దీప,దశరథ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన బీర్ల ఐలయ్య

ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన జన్నే శ్రీశైలం, గోధుమ కొమరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి గంధమల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ,మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




నూతన అబులెన్స్ ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా మంజూరు అయిన 108 అంబులెన్స్ ను స్థానిక ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం ప్రజాల దశాబ్ద కల నెరవేర్చిన ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి మండల ప్రజల తరఫున ప్రత్యేక దాన్యవాదలు తెలిపారు. ఈ సందర్భంగా అంబులెన్స్ పార్కింగ్ సౌకర్యార్థం కొరకు సింగల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, మైలారం సర్పంచ్ ఆనంద్ షెడ్డు నిర్మాణం కొరకు సుమారు రెండు లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో సరిత,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ్మా, సర్పంచ్ మహేష్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, బెద్య నాయక్, లక్ష్మారెడ్డి, కట్ట శ్రీకాంత్ గౌడ్, రాజు రెడ్డి, బోనం కూర మల్లేశం, మైలారం రామకృష్ణ,ఉప సర్పంచ్ భరత్, శ్రీధర్, రమేష్ గౌడ్, దండు యాదగిరి, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి రైల్వే స్టేషన్‌సుందరీకరణ

- నృసింహుడి ఆలయ నమూనాతో రైల్వే స్టేషన్ ముఖద్వారం
- 6న వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోదీ
- ఏర్పాట్లు చేస్తున్నరైల్వే అధికారులు
- ఉప్పల్ నుండి బీబీనగర్ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం
- రూ.6900 కోట్లు అంచనా



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో రానున్న కాలంలో రైల్వే ప్రజా రవాణా ప్రజలకు మరింతగా అందుబాటులో వచ్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వము ఎంఎంటిఎస్ యాదాద్రి వరకు తీసుకురావాలని ప్రయత్నిస్తూ ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ నుండి బీబీ నగర్ వరకు మెట్రో రైల్ వేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న రెండు రైలు మార్గాలతో పాటు మరో రెండు నూతన రైలు లైన్లు వేసే అవకాశముంది.

యాదాద్రి (రాయగిరి) రైల్వే స్టేషన్ సరికొత్త హంగులు

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా అత్యున్నత ప్రమాణాలు, సౌకర్యాలతో తీర్చిదిద్దనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 6న వర్చువల్ శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు సంబంధించి రైల్వే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఎంఎంటీ ఎస్ రెండో దశ కొన్నేళ్లుగా పెండింగ్లో ఉన్న విషయం తెలిసిందే. రూ.320 కోట్లతో ఘట్కేసర్ నుంచి (రాయగిరి) యాదాద్రి వరకు రెండో దశ ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఇటీవల యాదాద్రి రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఘట్కేసర్ నుంచి యాదాద్రి వరకు 33 కిలో మీటర్ల మేర అదనపు ట్రాక్ ఏర్పాటు వేయనున్నారు.రూ.24.5 అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా యాదాద్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు.

వంగపల్లి వరకు పొడిగింపు ప్రతిపాదన.

యాదాద్రి (రాయగిరి) వరకు ఉన్న ఎంఎంటీఎస్ లైన్ ను వంగపల్లి వరకు పొడిగించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. రాయగిరి రైల్వే స్టేషన్ ఇరుకుగా ఉన్నందున విస్తరించాల్సి ఉంటుంది.
యాదాద్రి ఆలయ క్షేత్ర నమూనాతో రైల్వే స్టేషన్ ముఖ ద్వారం నిర్మించనున్నారు. ఎంఎంటీఎస్ నూతన లైన్ కోసం స్టేషన్ను తూర్పు వైపు విస్తరించ నున్నారు. నూతన స్టేషన్ బిల్డిం గ్ నిర్మాణం, ప్లాట్ ఫామ్ ఎత్తు పెంపు, పైకప్పుల పనులకు శ్రీకారం చుట్టింది. ఆధునీకరణ, ప్రయాణికులకు వెయిటింగ్ హాల్, మంచినీరు. టాయ్లెట్స్ పార్కింగ్ ఏరియా పనులను చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న రైల్వే స్టేషన్లో నూతనంగా నిర్మించి ప్లాట్ ఫామ్ అభి వృద్ధి చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న రేల్వే ప్రకారం స్టేషన్లు భువనగిరి, బీబీనగర్, ఘట్కేసర్ స్టేషన్లలో అదనపు మౌళిక వసతులు కల్పిస్తారు.

రెండో దశలో కదలిక

2016 లో మంజూరైన ఎంఎంటీఎస్ రెండో దశ పనులు నిధుల లేమితో నిలిచిపోయాయి. వంగపల్లి నుంచి యాదాద్రి పుణ్యక్షేత్రం ఐదున్నర కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అయితే వంగపల్లి వరకు పొడిగించే విషయం ఇంకా ఫైనల్ కాలేదని రైల్వే శాఖఅధికారి ఒకరు చెబుతున్నారు.

మెట్రో రైలు ప్రాజెక్టుకు రాష్ట ప్రభుత్వం ఆమోదం.

ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మెట్రో రైల్ ప్రాజెక్టు విస్తరణకు కు రూ 60వేల కోట్లు మంజూరు చేస్తూ క్యాబినెట్ ఆమోదించింది ఇందులో ఉప్పల్ నుండి ఘట్కేసర్ మీదుగా బీబీనగర్ వరకు 25.3 కిలోమీటర్లు కు రూ. 6900 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ మెట్రో రైల్వే ప్రాజెక్టును భువనగిరి మీదుగా యాదాద్రి వరకు పొడిగించాలని డిమాండ్ ఉన్నది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పారిశ్రామిక నగరమైన బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ వైద్యశాలకు నగరం నుంచి నేరుగా చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు నాలుగు ఏళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పారిశ్రామిక రంగాలకు కార్మిక రవాణా, వస్తు రవాణా తో పాటు ఎయిమ్స్ కు వైద్యం కోసం వచ్చే ప్రజలకు సౌకర్యాలు పెరిగే అవకాశం ఉంది.

పంట నష్టపోయిన రైతులకి ఇండ్లు కోల్పోయిన పేదవారికి నష్ట పరిహారమివ్వాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఇటీవల వరుస వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు, ఇల్లు కోల్పోయిన పేదవారికి తాగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఆలేరు పట్టణంలో సీపీఐ(ఎం) పట్టణ, మండల , కార్యదర్శులు ఎం ,ఏ ఎగ్బాల్, దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆపార్టీ ,పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను, ఇల్లు కూలిపోయిన పేదవారికి నష్టపరిహారం ఇవ్వాలని, గుంతల మైన రహదారులను మరమ్మతులు చేయాలని, మండలంలోని లో లెవెల్ కాజ్ వే లను హై లెవల్ బ్రిడ్జి లు గా నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు , సిఐటియు మండల కన్వీనర్ మోరిగడ రమేష్, డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్,బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, గణగాని మల్లేష్, చౌడబోయిన యాదగిరి, బండ శ్రీను,చెన్న రాజేశ్,దండు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మిక జేఏసీని చర్చలకు పిలవాలి

నవతెలంగాణ -బీబీనగర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల జేఏసీ సంఘాన్ని చర్చలకు వెంటనే పిలవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం వద్దకు చేర్కోని వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాల పెంపు కోసం తెచ్చిన జీవో నెంబర్ 60ని అమలు చేసి కార్మికులకు పని భారం పెంచ్చే జీవో నెంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం అందజేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్యంగా గతంలో పోరాటాలు చేసిన సందర్భంగా వేతనాలు పెరిగాయని, నేటి సమ్మె మరింత ఐక్యమత్యంతో ఉద్యమించి సమ్మె డిమాండ్లను సాధించుకోవాలని తెలంగాణ వ్యవసాయ సంఘం కార్మికులకు అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, నాయకులు బాలయ్య, వందన, బండి మల్లేష్, రామారావు, అండాలు, గోవింద్, మల్లేష్, సుధా, పొట్ట రవి, స్వామి, పొట్ట నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం:28 రోజులుగా కేసీఆర్ మొండి వైఖరి చూసి బాధపడే గ్రామపంచాయతీ సిబ్బంది,కార్మికులు-పంట రుణాలు మాపిచ్చేస్తామని ప్రకటన చూసి సంతోషపడే అధికార బీఆర్ఎస్ పార్టీ భజన పరులు గురువారం మండల కేంద్రంలోని చౌరస్తాలో పక్కపక్కనే తమ కార్యక్రమాలు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న జిపి సిబ్బంది కార్మికులు ప్రభుత్వ మొండి ని వైఖరి నిరసిస్తూ గ్రామంలో డప్పు సప్పుడుతో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం చౌరస్తాలో బయటాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తన మొండి వైఖరిని వీడి జిపి సిబ్బంది, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే శ్రీనివాస్,బచ్చనగోని గాలయ్య,దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, పలువురు జిపి కార్మికులు పాల్గొన్నారు.రైతు పంట రుణాలను మాపి చ్చేస్తున్నట్లు కేసిఆర్ ప్రకటన చేయడంతో బీఆర్ఎస్ నాయకులు గురువారం చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పార్టీ



నాయకులు మాట్లాడుతూ పంట రుణాలను మాఫీ చేసి కేసీఆర్ రైతు పక్షపాతి అనిపించుకున్నారన్నారు.రైతాంగ సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కత్తుల లక్ష్మయ్య,వీరమల్ల వెంకటేష్,జక్కిడి జంగారెడ్డి,మన్నే ఇంద్రసేనారెడ్డి, చిత్రసేనారెడ్డి,హిమాలి,బిక్షపతి పలువురు నాయకులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి:గ్రామ పంచాయతీ శాఖ మంత్రి క్యాంప్ ఆఫీస్ ముందు జరిగే ఈ నెల 4,5తేదీల్లో జరిగే నిరసన శుక్రవారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు కోరారు. గురువారం సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి చాంద్ పాషా లింగస్వామి ఉపేందర్ గంగయ్య తోళ్ల మల్లేష్ జయమ్మ బుచ్చయ్య మంజుల స్వప్న శేఖర్ స్వామి యాదగిరి రజిత బాలమ్మ పద్మ యాదమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు .

గుండాల:గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 29 వ రోజు బోనాలు,వీరభద్రుడి వేషధారణతో బస్టాండ్ నుండి తహశీల్దార్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు,గ్రామపంచాయతీ కార్మికులు యామగాని గోపాల్,ఇటుకల పరశురాములు,అన్నెపర్తి గిరిబాబు,సురేష్,కొండయ్య,సాయి కృష్ణ,సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండీ ఖలీల్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ :యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం 29వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు డి. రామనర్సయ్య ఉపాధ్యక్షులు బి. బాలరాజు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, బి.నరసింహ, సహాయ కార్యదర్శి ఎన్.నర్సింహులు, కోశాధికారి స్వామిదాస్, ఎ.నవీన్, కార్యవర్గ సభ్యులు జి.స్వప్న, జగత్ రెడ్డి, సత్యనారాయణ, మొగులయ్య, కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ గురువారం మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని పండుగ సెలవులు, రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన అదనంగావెయ్యి రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటి యు పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, బట్టు కొండయ్య, మాచర్ల రాములు, నరసింహ, గద్దె యాదగిరి, వరమ్మ, శాంతమ్మ, నిర్మల, శ్యామల, రాధా, నర్సమ్మ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు ఇతర సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికుల సమ్మె 29వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారికి మద్దతు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ జిపి కార్మికుల ఉద్యోగుల ఇతర సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే సీఎం కేసీఆర్ స్పందించకపోవడ బాధాకరమన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ ,చీర బోయిన రాజయ్య, నరసింహారెడ్డి ,జేఏసీ మండల అధ్యక్షుడు రమేష్ ,సఫాయి కార్మికులు రామ నర్సింహారెడ్డి, ప్రవీణ్ ,నాగరాజు, శివ ,ఉప్పలమ్మ సుగుణ, లక్ష్మీ ,కొమరయ్య, శ్రీకాంత్ ,కవిత ,పద్మ, పుష్ప ,సుధారాణి ,ఎల్లమ్మ ,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రంలోని రైతుల పంట రుణమాఫీ చేయడం సంతోషకరమని, రైతులు పంట రుణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని వెల్లంకి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి దిగ్విజయంగా అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి, ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు బిస్కుంట్ల సత్యనారాయణ , సామల ధర్మరాజు ,వివిధ పార్టీల నాయకులు హైదరాబాద్ లో గురువారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పట్టణంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి తన నివాసంలో గురువారం పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి.మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ పెద్దల చక్రపాణి ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ జిల్లా యూత్ కన్వీనర్ పెద్దల సుధాకర్, దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పి. బాలరాజ్, దేవస్థాన డైరెక్టర్లు గురుదానయ్య,కె. కృష్ణ, అంబేద్కర్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శ్రీను, సివిల్ కాంట్రాక్టర్ పెద్దల బాలయ్య, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు పెద్దల. మల్లేష్, డ్రైవర్ యూనియన్ కంసాని యాదగిరి, యూత్ వింగ్ కుక్క వినోద్, కె. ధనుంజయ్, కె. విష్ణు, జె. బాబు, పి. సధానందం, కె. వినయ్, కె. సొల్మన్, పి. చైతూ, పి. వివేక్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పి. చంద్రశేఖర్, యూత్ ప్రెసిడెంట్ కొమ్ము శ్యామ్ లు పాల్గొన్నారు.

చండీయాగం అష్టమాతృక దక్షిణామూర్తి హోమం

నవతెలంగాణ- ఆలేరు టౌన్

అష్టశక్తి నక్షత్రమైన ధనిష్ఠా నక్షత్రాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి నివాసంలో గురువారం చండియాగంలో భాగంగా,అష్టమాతృకా హోమం, దక్షిణామూర్తి హోమం, పంచాయతన సంపుటిత చండీ యాగం వేయి వస్త్రములు, తాంబూలము, తామరపువ్వులు, తేనె, నెయ్యి తెల్లావాలతో వేద పండితులు లక్కావర్జుల పాండురంగ శాస్త్రి, కంచిపీఠ సిద్ధాంతి లక్కావర్జుల సుబ్రహ్మణ్య శాస్త్రి అంగరంగ వైభవంగా వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల లీలా కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ అనంతరం 36 రకములైన వివిధ హారతులతో అమ్మవారిని అర్చించడం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. భక్తులందరూ కార్యక్రమంలోపాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందలని కోరారు.

మణిపూర్ హింసపై నిరసన

నవతెలంగాణ - భువనగిరి

మణిపూర్ లో జరుగుతున్న హింస భారతదేశ ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించే సంఘటన అని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం మణిపూర్ హింసపై కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ మజార్ పాషా (బబ్లు) , జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి స్టాలిన్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగాపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ లో మానవత్వానికి మచ్చ తెచ్చే సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని మోడీ హోం మంత్రి అమిత్ షా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ కార్యమంలో నాయకులు దర్గాయ హరిప్రసాద్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా శ్రీనివాసరావు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల నూతన తహసీల్దార్‌గా పి.శ్రీనివాసరావు గురువారంబాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఉన్న తహసీల్దార్ పద్మ సుందరి హైదరాబాదుకు బదిలీపై వెళ్లారు. మండలంలో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామానుజ చారి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టులు, రోడ్లకు మరమత్తులు చేయాలి



నవతెలంగాణ -రామన్నపేట

ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలో కల్వర్టులు, రోడ్లు ధ్వంసం అయ్యాయని వాటిని వెంటనే మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తెచ్చి ప్రజల సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గాలయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో రోడ్లవద్ద కల్వర్టులు, చెక్ డ్యాంలు పూర్తిగా ధ్వంసమై వర్షం వస్తే ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అన్నారు. రామన్నపేట నుండి కక్కిరేణి, అమ్మనబోలు రోడ్లు మొత్తం ధ్వంసమై ప్రయాణం నరక కూపంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు బోయిని ఆనంద్, బల్లూరి అంజయ్య, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, కందుల హనుమంతు, గొరిగె సోములు, వేముల సైదులు, యండి రషీద్, గుండాల భిక్షం, తొలుపునూరి శ్రీనివాస్, శానగొండ వెంకటేశ్వర్లు, పిట్టల శ్రీనివాస్, ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కక్కిరేణి ఈదులవాగుపై కల్వర్టు నిర్మించాలి

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామం నుండి రంగమ్మగూడం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న ఈదులవాగుపై వంతెన నిర్మించి రైతులు, ప్రజలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి వాగును పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం కల్వర్టు నిర్మాణం కోసం సిమెంట్ గూనలు వేసి వదిలేసారని, రైతులు, మహిళలు వాగు దాటలేక నానా అవస్థలు పడుతున్న చూస్తూ పట్టించుకోని పాలకులు ఉండడం దురదృష్టకరమన్నారు. . ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వేముల సైదులు, గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య నడిగోటి రమేష్, ఆరూరి దామోదర్, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నులి పురుగుల నివారణా మాత్రల పంపిణీ

నవతెలంగాణ-గుండాల

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ తాండ్ర అమరావతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక సంవత్సర పిల్లల నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని,ఈ మాత్రలు పిల్లలలో రక్తహీనత తగ్గించడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి,డాక్టర్ ప్రసన్న కుమార్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,హెల్త్ సూపర్వైజర్లు నాగజ్యోతి,భాగ్యలక్ష్మి,ఏఎన్ఎం స్వర్ణలత,అంగన్వాడి సూపర్వైజర్ షమీమ్ మరియు ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : నులి పురుగుల నిర్మూలనకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అని స్థానిక, సంస్థల ఆదనపు జిల్లా కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూలులో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూల దినోత్సవం కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గురువారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మాత్రలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాధిక, లక్ష్మి, పావని, నీలవేణి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ -బొమ్మలరామారం

రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అన్నారు.రైతులకు రుణమాఫీ చేసినందుకు గురువారం రోజున మండల కేంద్రంలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని రైతు కష్టాలను తీర్చడమే ధ్యేయంగా కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ్మా, సింగల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, బెద్య నాయక్, లక్ష్మారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్,కట్ట శ్రీకాంత్ గౌడ్, బోనం కూర మల్లేశం, మైలారం రామకృష్ణ,ఉప సర్పంచ్ భరత్, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి,శ్రీధర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : మండలంలోని టేకులసోమారంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు గురువారం సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు సమితి మండల కన్వీనర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచి, రైతు రుణమాఫీ కి పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకున్న శుభసందర్భముగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చేగూరి భారతమ్మ గోపాల్, చేగూరి జంగయ్య, రైతులు దండెబోయిన ముత్తయ్య, పల్లె ముత్యాలు,రాజమల్లు, బాల నర్సింహ,వరమేష్,వెంకటేశం,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ ప్రారంభించిన సందర్భంగా సీఎం కేసీఆర్, భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య ఎంపీటీసీ కంచి లలిత, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక యాదగిరి, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆలేరు టౌన్ : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడంతో పట్టణంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ ,ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత , ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి చిత్రపటానికి, ఆలేరు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ,ఆలేరు బస్టాండ్ ఆవరణలో పట్టణ మండల అధ్యక్షులు పుట్ట మల్లేశం , గంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారంసీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రైతన్నలు సీఎం కేసీఆర్ కు పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులు ఆనందోత్సాహాలతో ఎడ్ల బండ్లు కట్టుకొని మరి పాలాభిషేక కార్యక్రమానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య ,సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ యంపిటిసి పూలపెల్లి జనార్దన్ రెడ్డి, సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, పట్టణ అధ్యక్షకార్యదర్శులు నాగులపెల్లి దేవగిరి, గజ్జెల్లి రవి , బిఆర్ఎస్ మండల యువ నాయకులు లిపరమేష్ గూడెపు, బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాశం విష్ణువర్ధన్,నాయకులు బాలెంల విద్యాసాగర్ ,యంపిటిసీలు సర్పంచ్ ఉప సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : సీఎం కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసినందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారి పై ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చారు. అనంతరం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గిరికటి నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌లు వెల్మకన్నె యాదగిరి, చౌట వేణుగౌడ్, నాయకులు కొత్త పర్వతాలు, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, అల్లాపురం కిష్టయ్య, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, సుర్కంటి రాంరెడ్డి, ఎమ్‌డి.ఖలీల్, దొడ్డి శ్రీశైలం, పబ్బతి వెంకటయ్యగౌడ్, దౌడి బాలరాజు, సుర్వి మల్లేశ్‌గౌడ్, బొతరాజు లింగస్వామి, దొడ్డి లింగస్వామి పాల్గొన్నారు.

తల్లి పాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తల్లిపాలల్లోనే వ్యాధి నిరోధక శక్తిగా ఎక్కువగా ఉంటుందని సీడీపీఓ మమత అన్నారు. గురువారం పట్టణంలోని ఇస్లాంపురం సెక్టార్‌లోని, సుందర్ నగర్-3 అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. తల్లిపాలపై అవగాహన కల్పించారు. ప్రకాశ్ నగర్ పీహెచ్‌సీ డాక్టర్.లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరమైన పరిశుభ్రతలు పాటించాలని, కాన్పుకి, కాన్పుకి మధ్య వ్యవధి పాటించాలని తెలపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రకళ, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, సెక్టార్ సూపర్వైజర్ పీ.మాధవి, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్లు పద్మ, శ్రీదేవి, ఝాన్సీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నవజాత శిశువుకు తల్లిపాలు అమృతం లాంటివని ఐసీడీఎస్ సూపర్వైజర్ బీ.అంజలి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్న తుమ్మలగూడెం గ్రామములో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పుట్టిన గంటలపే తల్లిపాలు ఇవ్వాలని, ముర్రుపాలలో కొలెస్ట్రాల్, విటమిన్, మినరల్, పోషకాలు



ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పైలాల్ కాలనీలోని 8వ అంగన్వాడి కేంద్రంలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్ట్ పెద్దవూర మండలం అంగన్వాడి సూపర్వైజర్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య కార్యకర్త గంగాబాయ్, అంగన్వాడి టీచర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సైదమ్మ, పుష్ప, ఆదిలక్ష్మి, పర్వీన్ ,నిర్మల ,సరళ ,నయీ మున్నీసా, దేవిక అంగన్వాడి ఆయా నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధరరావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో పాల్గొని మాట్లాడారు. తల్లిపాల ద్వారానే పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతల సంరక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను గర్భిణీ స్త్రీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల పరిధిలోని శివన్నగూడ,ఎరగండ్లపల్లి గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సబిత యాదగిరి రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు యశోద, పద్మ మాట్లాడుతూ.బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రు పాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఆరు నెలల నుండి పోషకాలతో కూడిన ఆహార అందించాలని,ఈ సందర్భంగా డబ్బా పాలు వద్దు-తల్లి పాలు ముద్దు అనే అంశంపై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదెలు మృతి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యుద్ఘాతంతో పేద రైతుకు చెందిన రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన అనుముల మండలం పుల్లారెడ్డిగూడెంలో బుధవారం రాత్రి జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లారెడ్డిగూడెంకు చెందిన మెసపురి నరసింహ్మాచారి తన రెండు గేదెలను బుధవారం సాయత్రం సుమారు చల్మారెడ్డిగూడెం వాగు దగ్గర మేతకి వెళ్ళాగా అక్కడ వాగులో ఉన్న బోరుకి వెళ్ళే స్టాటర్ వైరు తగిలి కరెంట్ షాక్‌తో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. సాయత్రం గేదెలు ఇంటికి రాకపోవడంతో వాటిని వెతుకు తుండగా చలమారెడ్డి గూడెం వాగులో కరెంటు షాక్‌కు గురై మృతి చెంది వున్నాయని బాధితులు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన కుటుంభం గేదేల పాలతో జీవనాధారం పొందుతున్నారు. జీవాణాధారమయిన రెండు గేదెలు చనిపోవడంతో కన్నీరుమున్నీరుగా
కుటుంభ సభ్యులు విలపిస్తున్నారు. ప్రభుత్వం తనని అడుకోవాలని కోరారు.

దేవరకొండ తహసీల్దారుగా సంతోష్ కిరణ్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ తహసీల్దారుగా జీ.సంతోష్ కిరణ్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ రాజు ఆర్డీవోగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి మండల తాసిల్దారుగా పనిచేస్తున్న సంతోష్ కిరణ్ దేవరకొండకు బదిలీ అయ్యారు.

అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించాలి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలోని అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోసం గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రతి గురువారం మండల కేంద్రంలో నిర్వహించే అంగడికి వచ్చే రైతులకు, వ్యాపారులకు అంగడిలో ఉండాల్సిన సౌకర్యాలకు నోటు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

త్రిపురారం తహసీల్దార్‌గా జయ శ్రీ

నవతెలంగాణ-త్రిపురారం

రాష్ట్ర వ్యాప్తంగా తాహసీల్దర్ బదిలీలు జరగడంతో త్రిపురారంలో పని చేస్తున్న కేసీ.ప్రమీల నాగూర్ కర్నూల్‌కు వెళ్లగా హుజూర్‌నగర్‌లో పనిచేస్తున్న జయ శ్రీ త్రిపురారం తాహసీల్దర్‌గా గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రెవెన్యూ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం నిత్యం అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ సైదులు, జూనియర్ అసిస్టెంట్ నరసింహ, ఆర్ఐలు జాన్సీ, సైదులు, ధరణి ఆపరేటర్ సతీష్ తదితులున్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం విడుదల

నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ పార్టీ హామీలు, ప్రగతికి సోపానాల కరపత్రాన్ని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వహక కార్యదర్శి దైద రవీందర్ గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే పథకాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బలి నరసింహరెడ్డి, కౌన్సిలర్ దైద స్వప్న, నాయకులు మహ్మద్ సర్వర్ మియా, యండి యూసుఫ్, దీకొండ ధనమ్మ, చనగోని రాజశేఖర్ గౌడ్, నర్సింగ్ మహేష్ గౌడ్, దైద సురేష్, వంటెపాక సతీష్ , వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, రమాకాంత్, కందికంటి భాస్కర్ పాల్గొన్నారు.

వృద్ధులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-నకిరేకల్



లయన్స్ క్లబ్ , లయన్స్ క్లబ్ ఆఫ్ నవ్య సంయుక్తంగా గురువారం లయన్స్ వృద్ధాశ్రమం చారిటబుల్ ట్రస్ట్ లో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి మాట్లాడుతూ వృద్ధులకు ఏర్పడే సమస్యలను, వారికి జరిగే ఒడిదోడుకులను ఏ విధంగా పరిష్కరించుకోవాలో వివరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం చైర్మన్ బొల్లం కృష్ణమూర్తి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, లైన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం కార్యదర్శి ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, పూర్వాధ్యక్షులు పోతుల రాములు, మండల సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు బి. ప్రకాష్ రావు, పి.మల్లయ్య ఉపాధ్యక్షులు ఎన్.రామ్మోహన్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ నవ్య నకిరేకల్ ప్రధాన కార్యదర్శి ఎన్.రమాదేవి పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న క్యాషియర్‌కు సన్మానం

నవతెలంగాణ- చింతపల్లి

గురువారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో గత నాలుగు సంవత్సరాల నుండి పనిచేసిన బ్యాంక్ క్యాషియర్ రమేష్ ను పలువురు బిజినెస్ కరస్పాండెంట్ లు మరియు బిజెపి నల్గొండ జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య. శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఎంతోమంది ప్రజలతో మమేకమై బ్యాంకుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తనపై అభిమానం పెంచుకున్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ క్యాషియర్ రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమేటి రామకృష్ణ, పాండు, రూప్ సింగ్, కురుమేటి రాజు వెంకటరమణ ,జంగయ్య, లింగం తదితరులున్నారు.

రక్తహీనత రహిత సమాజ నిర్మించాలి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

రక్తహీనతరహిత సమాజ నిర్మాణాలకు నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ము నార్కట్ పల్లి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నులి. పురుగుల నివారణ దినోత్సవం. సందర్భంగా గురువారం విద్యార్థులకు. ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మిగిచ్చే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతం పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతపై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రామకృష్ణ, సర్పంచ్ స్రవంతి, ఎంపీటీసీలు ముత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఆరోగ్య క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను చిట్యాల ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ వెంకటాపురం హెల్త్ అసిస్టెంట్ బద్దుల స్వరాజ్యం ఆధ్వర్యంలో స్థానిక పురపాలక పట్టణంలో గల గ్రీన్ గో పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ స్వరాజ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ, జిల్లాల లత, కరస్పాండెంట్ గోవర్ధన్, ఉపాధ్యాయులు నేహ, విజ్ఞ, మమత, ప్రవళిక, వేలుపల్లి శేఖర్, కునూరు మధు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : 19 ఏండ్లలోపు విద్యార్థులందరు నులిపురుగుల నివారణ కోసం అల్బేండజోల్ మాత్రలు వేయించుకోవాలని మండల వైద్యాధికారి నగేష్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణి చేసి మాట్లాడారు. మండలం లో 72 పాఠశాలలో విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ మాత్రల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శ్రీనివాస్, ఎంపీహేచ్‌ఏ వెంకటమ్మ, ఆశావర్కర్లు జయమ్మ, కృష్ణవేణి, మరియమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ప్రతి విద్యార్థి కూడా ఆల్బెండజోల్ నులిపురుగు మాత్రలను వేసుకోవాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వారు కొండమల్లేపల్లి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలను వాడకపోతే పిల్లలలోని ఎదుగుదల నిలిచిపోయి బక్క చిక్కి పోతారని ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఇచ్చేటటువంటి నులిపురుగు మాత్రలను రెండు విడతలుగా టాబ్లెట్లను వేసుకోవాలని వారన్నారు. మీరు వెంట ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

మర్రిగూడ తహసీల్దార్‌గా మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల నూతన తహసీల్దార్‌గా ఎం మహేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించానని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం మర్రిగూడ తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించానని పేర్కొన్నారు. తాసిల్దార్‌కు డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, ఆఫీస్ సిబ్బంది, శుభాకాంక్షలు తెలిపారు.

బరిగెల వెంకయ్య మృతి బాధాకరం

సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-చండూరు



సీపీఐ సీనియర్ నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకుడు బరిగల వెంకయ్య మృతి బాధాకరమని సీపీఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చండూరు మండలం కొండాపురం గ్రామంలో వెంకయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ బరిగెల వెంకయ్య తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండాను చేత పట్టి తుది శ్వాస వరకు పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన నాయకుడని ఆయన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బరిగల వెంకయ్య గారు కొండాపురంలో పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన నాయకుల్లో ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బచ్చునగోని గాలయ్య, బొల్గురి నరసింహ, నలపరాజు రామలింగయ్య, కురుమిద్దె శ్రీనివాస్, నలప రాజు సతీష్ కుమార్, చాపల శ్రీను, బొడ్డు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ చండూరు మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, ఇడికూడ సర్పంచ్ నల్ల లింగయ్య, కొండాపురం సర్పంచ్ బరిగల యాదమ్మ, బరిగల వెంకటేష్, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి రాములు, గిరి లింగస్వామి,దోటి వెంకన్న, గంట రమేష్, సి.హెచ్ ఊశయ్య, బరిగల శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే వెంటే బీఆర్ఎస్ నాయకులు'

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంటనే ఉన్నారని పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో నియోజకవర్గ పిఎసిఎస్ చైర్మెన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రవీంద్రకుమార్ గెలుపు ఖాయం అన్నారు. ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు వ్యతిరేకంగా బుధవారం డిండి మండలంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గంలోని పీఏసీఎస్ చైర్మెన్లు ఎవరు పాల్గొనలేదని, పత్రికల్లో వచ్చిన వార్తను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అబద్దం ప్రచారాలు మానుకోవాలని, తామందరం ఎమ్మెల్యే వెంటనే ఉంటామని, వారి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్లు వెలగ పూడి వల్లపురెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, ముక్కమల్ల బాలయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు కుంభం నరేష్ గౌడ్, గౌని సత్యనారాయణ, పల్లె పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళుతుందని భావించి వారి సంక్షేమం కోసం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు రుణమాఫీకి ప్రభుత్వం ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ శ్రేణులు రైతులతో కలిసి గురువారం రైతు వేదికలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, కార్యదర్శి జిట్టా చంద్రకాంత్, గుండెబోయిన సైదులు, శీలా సత్యనారాయణ, దాసరి నరసింహ, భిక్షంరెడ్డి, శ్రీశైలం, శేపూరి మారయ్య, జిట్ట బొందయ్య, వరకాంతం నరేందర్ రెడ్డి, రుద్రవరం యాదయ్య, జయారపు శివప్రసాద్, సాదిక్, ఆవుల ఆనంద్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా చండూరు మండల, మున్సిపల్ కేంద్రాల్లో బీఆర్ఎస్ మండల టౌన్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సహకార సంఘం బ్యాంకు దగ్గర, చండూర్ మున్సిపాలిటీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కోడి సుష్మ వెంకన్న , సింగిల్ విండో వైస్ చైర్మన్ గుండమళ్ళ శ్రీను , డైరెక్టర్ లు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, టౌన్ పార్టీ అధ్యక్షులు భూతరాజ్ దశరథ, టౌన్ యూత్ అధ్యక్షులు మొగుదాల వెంకన్న , మున్సిపల్ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండల కేంద్రంలో..

గట్టుప్పల మండలం కేంద్రంలోని చౌరస్తాలో 19 కోట్ల రూపాయల రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి క్షీరభిషేకం చేసి టపాసులు కాల్చి, స్వీట్లు పంచి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా గట్టు ప్పల మండల బి అర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం అధ్యక్షనతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు

కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, స్థానిక సర్పంచ్ కుమారి ఇడం రోజా, అంతం పేట సర్పంచ్ శేకర్, శేరుగుడెం సర్పంచ్ పద్మ నరసింహ, సీనియర్ నాయకుడు ఆచ్చిన శ్రీనివాస్, ఎంపిటిసి సంగం మండల



అధ్యక్షుడు గోరిగే సత్తయ్య అవ్వారి గీత శ్రీనివాస్,గ్రామ శాఖల అధ్యక్షులు బండారి చంద్రయ్య, బీమనపల్లి సత్తయ్య, అయితరజు హనుమంతు, సీనియర్ జర్నలిస్ట్ మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పోరెడ్డ ముత్త రెడ్డి, చెరిపల్లి ఆంజనేయులు, చిలుకూరు అంజయ్య మధగాని సత్తయ్యా తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అని కొండమల్లేపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటన పై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రైతులతో కలిసి స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఎలిమినేటి సాయి, మాడుగుల యాదగిరి, వస్కుల కాశయ్య ,ఆయా గ్రామాల సర్పంచులు ఆర్ రాములు నాయక్, రాము నాయక్, ఉప సర్పంచ్ గంధం సురేష్ తులసి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ అన్నారు.రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ 19 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ వర్త్య దేవేందర్ నాయక్, కౌన్సిలర్ మహమ్మద్ రైస్ ,మూడవ జయప్రకాష్, పొన్నబోయిన సైదులు ,టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు ,నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతుల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కేసీఆర్ రైతు బాంధవుడు అయ్యాడని బీఆర్ఎస్ నాయకులు అభివర్ణించారు. రైతు రుణమాఫీ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పిటిసి ఏవీ రెడ్డి, మండల రైతు బంధు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు ఆధ్వర్యంలో రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోగుల వెంకటరెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, కోరే యాదయ్య, కడారి శ్రీశైలం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, బాబురావు నాయక్, సంఘం గణేష్, బెల్లి సత్తయ్య, గుండెబోయిన రాజమల్లు, పంగ దేవేందర్, అందుగుల యాదయ్య, నాంపల్లి హనుమంతు, దండిగ నరసింహ, బుషిపాక ఏడుకొండలు, జల్లల సైదులు, సర్దార్ నాయక్, విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : రైతురుణమాఫీ చేసినందుకు రైతులంతా కలిసి ధన్యవాదాలు తెలుపుతూ మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి,సర్పంచ్ దుండిగల యాదమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతరెడ్డి రవీందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గ్రామ వార్డ్ మెంబర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా బ్యాంకు రుణాలు ఒక లక్ష వరకు మాఫీ చేసిన సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆద్వర్యంలో రైతులతో కలిసి నాయకులు పెద్ద ఎత్తునకేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, ఉపాధ్యక్షులు చావ్వ నాసర్ రెడ్డి,నేతపురం ఎంపిటిసి సలహాదారుడు బాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మండల రైతు అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, అధికార ప్రతినిధి జటావత్ జవహర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువజన ఆ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి శ్రీను,మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు శాగం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా గురువారం చింతపల్లి మండలం కేంద్రములో అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేయడం పట్ల తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లడే రాములు హర్షం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన రైతు సంఘం గ్రామశాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతు సంఘాల పోరాటాలు, ఆందోళనలు దృష్టిలో పెట్టుకొని రైతులకు రుణ మాఫీ చేయడం అభినందనీయమని అన్నారు. సాపిడి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి లడే శ్రీను, రైతు సంఘం నాయకులు మోటె శేఖర్, నంద్యాల శ్రీనివాస్, మురాల గోపయ్య, సాపిడి నాగేశ్వరరావు, డీ.రంజిత్, దొడ్డి రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

డిండి : డిండి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తావద్ద ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షులు రాజినేని వెంటేశ్వర్‌రావు మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడవద్దని ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించారని, ఈ రోజు నుండి అమలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిండి యంపిపి మాధవరం సునీత జనార్ధన్‌రావు, సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, నాయకులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మేకల కాశన్న, గిరమోని శ్రీనివాసులు, బాదమోని శ్రీనివాసులు, జహంగీర్, దొంతినేని భగవంత్‌రావు, పేర్వాల జంగారెడ్డి, మేడమోని నిరంజన్, బాసిద్, మునగపాటి శ్రీను, గొడుగు వెంకటయ్య, పోలం ఈశ్వరయ్య, బొడ్డుపల్లి జయంత్, శ్రీనివాసరావు, ప్రమీల, జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అధికారుల అండదండలతో అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి చందంపేట ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మనబడి పథకంలోని నిధులను పిల్లలు లేనటువంటి ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించి వాటిని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో పాఠశాలలకు హాజరు కానటువంటి ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నటువంటి ఎంఈఓ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ లక్ష్మణ్ నాయక్, బూడిద వెంకటేష్, ఆంజనేయులు, మనోహర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో హరిత భారత్ కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం వెంకటాద్రిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పిల్లలు తప్పనిసరిగా మాత్రలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మోయిూద్, ప్రధానోపాధ్యాయులు గుంటి సత్యపాల్, ఆరోగ్య సిబ్బంది రేణుక, వీరయ్య, అరుణ్, ఆశ కార్యాకర్తలు అరుణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలి

నవతెలంగాణ -చండూర్

అర్హత కలిగిన దళిత కుటుంబాలందరికీ దళితబందు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టిన దళిత బందు పథకం కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాకుండా అర్హత కలిగిన ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, యస్ సి మోర్చా జిల్లా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొబ్బల మనోహర్ రెడ్డి, మేకల సుదర్శన్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు కొత్తపాటి సతీష్, కళ్యాం సురేందర్ రెడ్డి, యువమోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, కారింగు సాయి, పందుల సత్యం గౌడ్, కాటం రవి, యస్ సి మోర్చా అధ్యక్షులు నారపాక రాజేందర్, ఇరిగి లక్ష్మయ్య, ఇరిగి చరణ్, యువమోర్చా మున్సిపల్ అధ్యక్షులు సోమ శంకర్, మన్నెం ప్రవీణ్, వేముల పవన్, భూతరాజు వేణు, బోడ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-చండూరు

వరద బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మోగుదాల వెంకటేశం, జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో వరద బాధితుల కోసం విరాళం సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వెంటే మేము

రవీంద్రకుమార్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఖండిస్తున్నాము.

నవతెలంగాణా-డిండి

దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్రకుమార్ వెంటనే మేము ఉంటామని, ఆయన పై వ్యతిరేక తీర్మానంను వ్యతిరేకిస్తున్నామని డిండి మండల టిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం స్థానికి నీటి పారుదలశాఖా అథితి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. బుదవారం డిండి మండలంలోని రుద్రాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే వ్యతిరేక సమావేశములో పలువురు స్థానిక స్టాండింగ్ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్‌కు మళ్ళీ టికెట్ ఇవ్వవదని దేవరకొండ మునిస్సిపల్ మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్‌ను టికెట్ ఇవ్వాలని తీర్మానం చేసినట్లు సమాచారం. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు గురువారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి రవీంద్రకుమార్ కు అనుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బుదవారం రుద్రాయిగూడెంలో ముగ్గురు నాయకులు తమకు అనుకూలంగా పనులు జరుగటం లేదని, వారి స్వలాభం కోసం సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. తమకు విందు ఏర్పాటు చేశామని మీరు తప్పకుండా రావాలని ఆహ్మానించారని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు తమకు ముందు తెలియదన్నారు. తాము రవీంద్రకుమార్ పై వ్యతిరేకంగా తీర్మానం చేయాలని చెప్పలేదని దానిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లనపల్లి, గోనబోయినపల్లి, బ్రాహ్మణపల్లి సర్పంచ్‌లు కాంపెల్లి భాస్యర్, ఎలిజాల అలివేలుమాధవయ్య, రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొనుగోటి కృష్ణారావు, ఒగ్గు వెంకటయ్య, శ్రీనివాసాచారి, చింతపల్లి పుల్లయ్య, వారి వెంట బిఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరావు, భగవంత్‌రావు, పేర్వాల జంగారెడ్డి, చింతపల్లి సుభాష్, మేకల కాశన్న, డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు, ఎం.ఏ. కలీం, తండు శ్రీనివాసులు, గొడుగు వెంకటయ్య కొప్పు బాలకృష్ణ, రుక్మారెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌గా శ్రీనివాస శర్మ

నవతెలంగాణ-చండూర్

చండూరు మండల నూతన తహశీల్దార్ గా శ్రీ.జే.శ్రీనివాస శర్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కోదాడ మండలం నుండి చండూరు కు బదిలీపై వచ్చారు. ఇక్కడ తాసిల్దారుగా ఉన్న అర్జున రెడ్డి ఆర్డీవో గా పదోన్నతి పై వెళ్లారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే రైతులైన ఇతర సమస్యలున్న తన వంతుగా పరిష్కారం చేస్తానన్నారు.

దళిత బంధు అందరికీ వర్తింపజేయాలని ధర్నా

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ దళిత బంధు పథకాన్ని వర్తింపచేయాల డిమాండ్ చేస్తూ బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ నాయకులు భాస్కరరావు, రాజు, మేడి గణేష్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్ పై వీగిపోయిన అవిశ్వాసం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పై డైరెక్టర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని డి సి ఓ రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జులై 10వ తేదీన జిల్లా సహకార సంఘం కార్యాలయంలో 8 మంది డైరెక్టర్లు చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరారని. పరిశీలించిన అధికారుల ఆదేశానుసారం గురువారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టామని చైర్మన్ తో సహా 13 మంది డైరెక్టర్లు ఉండగా మద్దతుగా పగడాల లింగయ్య, మహేశ్వరం మారెమ్మ, బాయి కాడి ఏడుకొండలు, ఉప్పునూతల మల్లయ్య, చామకూరి తేజశ్రీ, మలిగిరెడ్డి మల్లారెడ్డి,ఆరుగురు డైరెక్టర్లు మాత్రమే హాజరయ్యారన్నారు.అవిశ్వాసం నెగ్గాలంటే కనీసం తొమ్మిది మంది డైరెక్టర్లు మద్దతు తెలుపవలసి ఉండగా కేవలం ఆరుగురు డైరెక్టర్లు మాత్రమే మద్దతు తెలపడంతో, ఇచ్చిన సమయం ముగియడంతో అవిశ్వాసం వీగినట్లు ప్రకటించామని తెలిపారు. సమావేశ అనంతరం రైతులు తమ కోత బిల్లులను చెల్లించాలంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తం అవ్వడంతో ఎస్సై రంగారెడ్డి రంగ ప్రవేశం చేసి పరిస్థితిని సక్కదిద్దారు.అధికారులు రైతులకు బిల్లులను త్వరలో అందిస్తామని చెప్పడంతో నిరసనను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ సి ఏ ఓ గోలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ రఫీ మరణం పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణా-డిండి

డిండి పట్టణ బిఆర్ఎస్ మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ రఫీ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని బిఆర్ఎస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గత కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో రఫీ మరణించటంతో ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రఫీ కుటుంబానికి తాము అండదండగా ఉంటామని, భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాము అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్‌కమిటీ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, గిరమోని శ్రీనివాసులు, మేకల కాశన్న, ఎం.ఏ. కలీం, జహంగీర్, దొంతినేని భగవంత్‌రావు, వెంగల్‌రావు, బిచ్చానాయక్, తండు శ్రీనివాసులు, ఎం.డి.బాసిద్, కొమ్ము ప్రమీళ తదితరులు పాల్గొన్నారు. కుటుంబసభ్యులు ఇస్మాయిల్, జహంగీర్‌బాబ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీతో సహా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-కేతెపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కు ఇచ్చి న హామీ మేరకు రైతుల కు రైతు రుణ మాఫీని వడ్డీ తో సహా పూర్తి రుణ మాఫీ చేయాలి అని టి పి సి సి రాష్ట్ర ముస్లిం సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎమ్ డి యూసఫ్ జానీ డిమాండ్ చేశారు. గురువారం కేతపల్లి లో విలేకరుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ రైతులకుపూర్తి రుణమాఫీ చేస్తా అని క్యాబినెట్ మీటింగ్లో ప్రకటించారు. రైతులకు ఇట్టి రుణమాఫీ ఎలక్షన్ కన్నా ముందే కంప్లీట్ చేయాలి మరియు 2014, 2018 లో మీరు చెప్పిన హామీలన్నీ కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

కొంపల్లి గ్రామవాసికి డాక్టరేట్

నవతెలంగాణ-మునుగోడు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్న వృత్తిపరమైన సామాజిక కార్యకర్తలలో ఉద్యోగ ఒత్తిడి, బర్నౌట్ అనే అంశంపై పరిశోధన చేసిన నల్గొండ జిల్లాలోని మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సంకు శంకరయ్యకు ప్రసిద్ధ ఉస్మానియా విశ్వవిద్యాలయం, సోషల్ వర్క్ విభాగంలో బుధవారం ప్రొఫెసర్ ఎస్. ఎఫ్ . చంద్ర శేఖర్, శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పరిశోధన పత్ర సమర్పణకు ఆర్థిక సహకారాలు అందించిన ఐసిఎస్ఎస్ఆర్ ఢిల్లీ వారికి , ప్రో. ఎస్ ఎఫ్ చంద్ర శేఖర్ కు, ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ , సోషల్ వర్క్ విభాగానికి చెందిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

నవతెలంగాణ-కట్టంగూర్

ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వరద బీభత్సానికి గురై నిరాశ్రయులైన వారికి సీపీఐ(ఎం) తరపున సహాయం చేసే విధంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గింజల సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చిలుమల రామస్వామి, మురారి మోహన్, ఇటుకుల సురేందర్, గడగోజు రవీంద్రచారి, గుడుగుంట రామకృష్ణ, ముస్కు రవీందర్ ఉన్నారు.

పెన్ పహాడ్ : ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాలు, వరదల మూలంగా అనేక జిల్లాలలో ఇండ్లు, వ్యవసాయ పంటలతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన వరద బాధితులను ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు. మండల కేంద్రంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, వగ్గు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ- చండూర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గురువారం మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేష్, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య, బొమ్మర బోయిన పుష్పలత, ఇరిగి పుష్ప,జంగమ్మ,కిన్నెర అబ్బయ్య, వెంకటమ్మ, పద్మ, పి.చంద్రయ్య, వెంకన్న, పరమేష్, మహేందర్, శ్రీనివాస్, బిక్షం, యాదగిరి, నాగరాజు, అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో జీపి కార్మికులు



మర్రిగూడ

నిర్వహిస్తున్న సమ్మె గురువారం 29వ రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా జీపి కార్మికులు బిక్షటన చేస్తూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఒట్టిపల్లి హనుమంతు, ఊరి పక్క లింగయ్య, మంజుల, నక్క నరసింహ, పోలేపల్లి రాములు, గుండెపురి నరసింహ, సునీత, లక్ష్మి కాంత్, సాయి వెంకటయ్య వంపు ముత్తమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసన బోయిన హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తూ నిరసించి అనారోగ్యానికి గురైన గ్రామపంచాయతీ కార్మికుల్ని వారు పరామర్శించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిఐటియు మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్.కె ,అస్సాన్ మియా, కొప్పుల, వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, కనకయ్య, నేరమ్మ, ఎల్లమ్మ, రవి, సునీల్, సత్యానారాయణ సిహెచ్, శ్రీను పి ,నాగరాజు, కొండలు ఆర్, సైదులు పి ,సైదులు, పున్నయ్య, రంగారెడ్డి ,నాగమణి, వెంకటేశ్వర్లు, నవీను ,రామయ్య కోటయ్య ,నాగరాజు, రామారావు ,వినోద్, వెంకన్న, వీరారెడ్డి ,శ్రీనివాసరెడ్డి, అంజి, ప్రసాద్ ,రత్నం ,రాములు, ఇందిరమ్మ ,ఆంజనేయులు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రైతుల పక్షపాతి

బీఆర్ఎస్ సంబరాలలో పలువురు వక్తలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నకిరేకల్

తెలంగాణలో నడుస్తున్నది రైతుల ప్రభుత్వం.. కేసీఆర్ రైతుల పక్షపాతి.. తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన వాగ్దానం మేరకు... రైతులకు లక్ష రూపాయలలోపు రుణమాఫీని 45 రోజుల్లో పూర్తి చేయాలని కేసీఆర్ నిర్ణయించినందున నల్లగొండ గడియారం సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సంబరాలు నిర్వహించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా పేల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మెన్లు పాశం సంపత్‌రెడ్డి, అలకుంట నాగరత్నం రాజు, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, జాన్ శాస్త్రి, మైనం శ్రీనివాస్, లొడంగి గోవర్ధన్ పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు భువనగిరి దేవేందర్, సంధినేని జనార్ధన్ రావు, తిప్పర్తి కనగల్ పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతు రుణమాఫీని వెంటనే పూర్తి చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మెయిన్ సెంటర్లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రైతుల రుణాలు మాఫీ చేయాలంటూ సీఎం కేసీఆర్ బుధవారం ఆదేశాలు జారీ చేయడంతో.గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని వట్టిపల్లి చౌరస్తా వద్ద బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్,మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి శంకర్, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ,రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య,ఎస్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ, స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య, రైతు సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ- కోదాడరూరల్

అర్హత కలిగిన మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బి ఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోమేనేజర్ రాబిన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అవుట్ సోర్సింగ్ కార్మికులను జీవో నెంబర్ 60 ప్రకారం క్యాటగిరి ల వారీగా విభజించి అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అబ్బు, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు, లింగమ్మ, ధనమ్మ, వెంకటేశ్వర్లు, కుడుముల గోపి, దేవిక, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహాసభలను జయప్రదం చేయండి

ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జ్ సోమన్న మాదిగ

నవతెలంగాణ-మర్రిగూడ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు పార్లమెంటు ద్వారా చట్టబద్ధత సాధనకై ఈ నెల చివరి వారంలో హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ, అదేవిధంగా ఈనెల 17 న మర్రిగూడ మండల కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ పిలుపునిచ్చారు.గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ నెల 17న మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు.తక్షణమే నియోజకవర్గ పరిధిలో నూతన మండల, గ్రామాల కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా సభలో ప్రజెంట్ చేయాలన్నారు.సభల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ సునీల్ మాదిగ, ఇరిగి శ్రీశైలం మాదిగ, కొమిరి స్వామి మాదిగ, తిరుమలేష్ మాదిగ,వడ్డే రంజిత్ మాదిగ, అశోక్ మాదిగ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

స్వలాభం కోసమే అవిశ్వాసం

ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

కొంతమంది తమ స్వలాభం కోసమే తనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నారని ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి అన్నారు.గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత నాలుగు సంవత్సరాల కాలంలో ఎవరిని కించపరిచే విధంగా తన వ్యవహరించలేదని, ప్రతి కార్యక్రమాన్ని తన కోరం సభ్యులతో చర్చించి,అందరిని భాగస్వాములను చేస్తు నిర్వహించానని పేర్కొన్నారు. అధికార పార్టీ సభ్యులు కూడా తనతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా,తనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరడం జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. అవిశ్వాస తీర్మానం తమ స్వలాభం కోసమే తప్ప మరొకటి ఉండబోదని అన్నారు.సెక్షన్ 263 పంచాయతీరాజ్ యాక్ట్ 2018 ప్రకారం ఆర్డిఓకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే అర్హత లేదని హైకోర్టు ఇచ్చిన స్టేను ఎంపీపీ జే. వెంకటేశ్వర్లకు అందజేశానని పేర్కొన్నారు.దీనిపై ఆర్డిఓ పునర్ పరిశీలన చేసి వివరణ ఇచ్చేంతవరకు ఆగస్టు 5న జరగాల్సిన అవిశ్వాస తీర్మానాన్ని ఆగస్టు 9వ తేదీ వరకు గడువు పొడిగించమని కోరినట్లు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవ తెలంగాణ- హుజూర్ నగర్ టౌన్

ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సర్వే చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రాకముందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, శానిటేషన్ వర్కర్ల అధ్యక్షుడు నాగయ్య, కార్యదర్శి శ్రీను, సహాయ కార్యదర్శి శ్రీను, కోశాధికారిసుమన్, కోటి, నాగరాజు, రాములమ్మ పద్మ ,ఎస్. కె ఖైరున్ బేగం, గోవిందమ్మ, సునీత, నవీన్, నాగరాజు, కొంపాటి శ్రీను, రమణ, పద్మ, రమ, గోదావరి, శ్రీలక్ష్మి, ఉష ,భద్రమ్మ యశోద ,విజయలక్ష్మి ,రోజా, వీర కుమారి ,సత్యానంద, భగవాన్, వెంకటేశ్వర్లు, వెంకన్న ,రాఘవ తదితరులు పాల్గొన్నారు.